News Daily
ఎడిటర్ : B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS చంద్ర కాంత్

తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 04 | సంచిక :322 | ఖమ్మం | శుక్రవారం జనవరి 2, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

"నీళ్ల వెనకాల రాజకీయం ఉంది. ఎన్నికల్లో పార్టీ ఓడిపోతూ వస్తుండడంతో భారాస మనుగడ కష్టమవుతుందనే ఆ పార్టీ నేతలు జలవివాదం తీసుకొస్తున్నారు. కేసీఆర్, హరీశ్‌రావు అసత్యాలతో అపోహలు సృష్టిస్తున్నారు. ఏపీకి రేవంత్‌రెడ్డి సహకరిస్తున్నారన్న అపోహ ద్వారా పార్టీని బతికించాలని అబద్ధాలు చెబుతున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి

## కేసీఆర్, హరీశ్‌ల సంతకాలు తెలంగాణ పాలిట మరణ శాసనం





- కేసీఆర్ హయాంలో పాలమూరు-రంగారెడ్డిలో భారీ అవినీతి
- విచారణకు ఆదేశిస్తారన్న సమాచారంతో గోదావరిపై చర్చ చేస్తున్నారు
- భారాసను బతికించుకునేందుకు తెరపైకి నీటి సెంటిమెంట్
- పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు, కృష్ణాజలాలపై ప్రజాప్రతినిధులకు అవగాహన కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి

కేంద్రం వద్ద ఎపెక్స్ కౌన్సిల్ సమావేశంలో కృష్ణా నదిలో నీటి కేటాయింపుల పత్రంపై నాడు కేసీఆర్ చేసిన సంతకంతో తెలంగాణకు శాశ్వత అన్యాయం జరిగిందని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. కేసీఆర్, హరీశ్‌రావులు తెలంగాణను అచేతనావస్థలోకి నెట్టేసి... ఏపీ వారిని బలవంతుల్ని చేశారని ఆరోపించారు. ప్రజాభవన్‌లో గురువారం పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు, కృష్ణా జలాలపై ప్రజాప్రతినిధులకు అవగాహన కల్పించే కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కృష్ణా నీటికి తెలంగాణలో తల అయిన జూరాల దగ్గర వదిలేసి తోకలాంటి శ్రీశైలం దగ్గర నీటిని తీసుకునేలా నాడు భారాస పాలకులు పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును డిజైన్ చేయడంతో నీటి విషయంలో అన్యాయం, నిధుల దోపిడీ జరిగిందన్నారు. 'తలదగ్గర ఒడిసి పట్టుకుంటే ఏపీకి చుక్కనీరు వెళ్లే అవకాశం ఉండేది కాదు. వచ్చినవి వచ్చినట్లు తీసుకుంటే జగన్, చంద్రబాబు ఎవరికి చెప్పుకొనేవారు? తెలంగాణ గడ్డపైకి వచ్చి ఆపేవారా? మనం చెంబుడు నీళ్లు తీసుకునేలోపు.. ఏపీ బిందెలకు బిందెలు తీసుకెళ్లే అవకాశమిచ్చారు' అని విమర్శించారు. పాలమూరు-రంగారెడ్డిలో భారీ అవినీతి జరిగిందని, జూరాల నుంచి మారడంతో ప్రాజెక్టు వ్యయ అంచనాలు పెరిగాయి తప్ప.. రాష్ట్రానికి ఎలాంటి ప్రయోజనం కలగలేదని

వివరాలు 2లో..



## ఒక్క రాత్రే 314 కోట్ల లిక్కర్ సేల్

- అర్ధరాత్రి వరకు ఓపెన్ ఉన్న వైన్సులు
- గత నెలలో కలిసొచ్చిన పంచాయతీ ఎన్నికలు
- నెలలో ఐదు వేల కోట్లు దాటడం ఆల్ టైం రికార్డు

డిసెంబర్ లోనే 5.5,052కోట్ల మద్యం అమ్మకాలు

హైదరాబాద్: ఒక్క రాత్రే 314 కోట్లమద్యం అమ్మకాలు సాగాయి. రాష్ట్ర వ్యాప్తం గా ఒక్క డిసెంబర్ నెలలోనే రూ.5,052 కోట్ల విలువైన మద్యం విక్రయాలు జరిగినట్లు అధికారులు వెల్లడించారు. ఐదు రోజుల వ్య వధిలోనే రూ.1,344 కోట్ల మేర లిక్కర్ సేల్స్ నమోదయ్యాయి. మొత్తంగా చూస్తే ఒక్క నెలలో రూ.5,000 కోట్ల మార్క్ దాటడం ఆల్ టైం రికార్డ్ అని అధికారులు చెబుతున్నారు. పంచాయతీ ఎన్నికల హడావుడి, న్యూ ఇయర్ వేడుకలు ఒకేసారి రావడం వల్ల డిసెంబర్ నెలలో మద్యం విక్రయాలు భారీగా పెరిగినట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. దీంతో గత ఐదు రోజుల్లోనే ఎక్సైజ్ శాఖకు భారీ ఆదాయం లభించింది. మద్యం అమ్మకాలు ఊహించని స్థాయిలో పెరగడంతో కొత్తగా ప్రారంభమైన మద్యం దుకాణాల యజమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. న్యూ ఇయర్ వేడుకలు, ఎన్ని కల వాతావరణం కలిసి రావడంతో డిసెంబర్ నెల లిక్కర్ సేల్స్ ఎక్సైజ్ చరిత్రలో నిలిచిపోయే స్థాయికి చేరాయంటున్నారు.


### డ్రంకెన్ డ్రైవ్లో 2731 మంది అరెస్ట్



హైదరాబాద్: న్యూఇయర్ వేడులక సందర్భం గా హైదరాబాద్, రాచకొండ, సైబరాబాద్ కమిషనరేట్ల పరిధిలో నిర్వహించిన డ్రంకెన్ డ్రైవ్ లో 2,731 మందిని

వివరాలు 2లో..

## ఆపరేషన్ సింధూర్‌లో డీఆర్‌డీవో నిర్ణయాత్మక పాత్ర



దిల్లీ: రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీవో) తయారుచేసిన ఆయుధ వ్యవస్థలు ఆపరేషన్ సింధూర్‌లో నిర్ణయాత్మక పాత్ర పోషించాయని.. దేశ రక్షణ పట్ల సంస్థ నిబద్ధతకు, సాంకేతిక సత్తాకు అవి నిదర్శనంగా నిలిచాయని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రశంసించారు. రానున్న దశాబ్దంలో కీలక సంస్థలకు సుదర్శన చక్ర పేరిట గగనతల రక్షణ ఛత్రాన్ని ఏర్పాటుచేస్తామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిరుడు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోట నుంచి ప్రకటించారు. సుదర్శన చక్ర సృష్టిలో డీఆర్‌డీవో కీలక పాత్ర పోషిస్తుందని రాజ్‌నాథ్ తెలిపారు.

వివరాలు 2లో..

## కృత్రిమ మేధ ప్రయోజనాలు అందరికీ అందాలి



దిల్లీ: కృత్రిమ మేధను ఒక గొప్ప అవకాశంగా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అభివర్ణించారు. దీని ప్రయోజనాలు అన్ని వర్గాలకూ, ముఖ్యంగా అట్టడుగు ప్రజలకు అందాల్సిన అవసరాన్ని ఆమె గురువారం నొక్కి చెప్పారు. కేంద్ర నైపుణ్యాభివృద్ధి శాఖ ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో రాష్ట్రపతి ప్రసంగించారు. భారత ఆర్థిక రంగ అభివృద్ధికి కారకంగా ఏఐ ఎదుగుతోందని, రానున్న దశాబ్దాల్లో దేశ స్థూల దేశీయోత్పత్తి మెరుగుదలకు, ఉపాధికల్పన, ఉత్పాదకత పెంపుదలకు ఇది తోడ్పడుతుందని రాష్ట్రపతి అన్నారు. డేటా సైన్స్, డేటా ఎనలటిక్స్

వివరాలు 2లో..

## కేసీఆర్ ను విమర్శించడం అంటే సూర్యుడిపై ఉమ్మేయడమే

సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై హరీశ్ రావు కౌంటర్



- సీఎం రేవంత్ రెడ్డి అబద్ధాలు, అజ్ఞానంతో మాట్లాడుతున్నారని హరీశ్ రావు విమర్శ
- తెలంగాణ సాధించిన కేసీఆర్‌ను కసబ్‌తో పోల్చడం సంస్కారహీనమని ఫైర్
- కృష్ణా జలాల్లో కేసీఆర్ 299 టీఎంసీలకు ఒప్పుకున్నారనడం పచ్చి అబద్ధమన్న హరీశ్
- గోదావరి జలాలను ఏపీకి దోచిపెట్టేందుకే రహస్య కమిటీ వేశారని ఆరోపణ
- పాలమూరు ప్రాజెక్టుకు అనుమతులు తేలేకపోయారని ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజం

వివరాలు 2లో..

## గవర్నర్‌కు సీఎం నూతన సంవత్సర శుభాకాంక్షలు- లోక్ భవన్‌లో మర్యాదపూర్వక భేటీ



గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. లోక్ భవన్‌లో గురువారం గవర్నర్‌తో సీఎం మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఇరువురూ పలు అంశాలపై చర్చించారు. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్‌ను ఆయన నివాసంలో సీఎం రేవంత్‌రెడ్డి కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆయనకు పుష్పగుచ్ఛం

వివరాలు 2లో..

## నదీ జలాలపై సీఎంకు అవగాహన లేదు



మేము ఆయన దగ్గర ఏం నేర్చుకోవాలి?

చెక్‌డ్యాంలు ఎలా ఫెయిల్ చేయాలో నేర్పిస్తారా?: కేటీఆర్

నదీ జలాలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఏమాత్రం అవగాహన లేదని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. భాక్రానంగల్ ప్రాజెక్ట్ హిమాచల్‌ప్రదేశ్‌లో ఉందన్న విషయం కూడా తెలియని ముఖ్యమంత్రి.. నదీజలాలపై అసెంబ్లీలో మాట్లాడడానికి సిద్ధమవడం విడ్డూరమేనని అన్నారు. తెలంగాణభవన్‌లో గురువారం భారాస రూపొందించిన నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. భారాస నాయకులనుద్దేశించి.. అనంతరం మీడియాతో కేటీఆర్ మాట్లాడారు. "మేము ఆయన దగ్గర ఏం నేర్చుకోవాలి? చెక్‌డ్యాంలు ఎలా ఫెయిల్ చేయాలో నేర్పిస్తారా? మేడిగడ్డ ఎలా పేల్చారో చెబుతారా? సుంకిశాలను ఎలా కూల్చారో వివరిస్తారా? వట్టెం పంప్ హౌస్‌ను ఎలా ముంచారో చూపిస్తారా?

వివరాలు 2లో..

## ఈ ఏడాది 12 వందేభారత్ స్లీపర్ రైళ్లు

తొలి సర్వీసు కోల్‌కతా-గువాహటి మధ్య





దిల్లీ: సుదూర ప్రయాణాలు చేసే ప్రయాణికులకు వందేభారత్ స్లీపర్ రైళ్లు త్వరలోనే అందుబాటులోకి రానున్నాయి. దీనిపై రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ గురువారం ప్రకటన చేశారు. తొలి రైలు కోల్‌కతా-గువాహటిల మధ్య అందుబాటులోకి రానుందని తెలిపారు. ఈ రైలు ఈ నెల 18 లేదా 19న ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా ప్రారంభమవుతుందన్నారు. పశ్చిమబెంగాల్-అస్సాం మధ్య నడిచే ఈ రైల్లోని టికెట్ ధరలు.. విమాన టికెట్ల కంటే తక్కువే ఉంటాయన్నారు. ప్రస్తుతం ఈ రెండు నగరాల మధ్య విమాన ప్రయాణానికి రూ.6 వేలు నుంచి రూ.8 వేలు ఖర్చవుతోందని

వివరాలు 2లో..

# కేసీఆర్ ను విమర్శించడం అంటే సూర్యుడిపై ఉమ్మేయడమే

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సీఎం రేవంత్ తన నోటి నుంచి టీఎంసీల కొద్దీ అబద్ధాలు, క్యూసెక్కుల కొద్దీ అజ్ఞానాన్ని ప్రదర్శిస్తున్నారని, అబద్ధాలకు బ్రాండ్ అంబాసిడర్ ఆయనేనని ఘాటుగా విమర్శించారు. గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీశ్ రావు మాట్లాడుతూ.. నదీ జలాల పంపకాలు, ప్రాజెక్టులపై ముఖ్యమంత్రికి కనీస పరిజ్ఞానం లేదని ఎద్దేవా చేశారు. బచావత్, బ్రిజేష్ ట్రిబ్యునళ్ల మధ్య తేడా కూడా తెలియని వ్యక్తి సీఎంగా ఉండటం దురదృష్టకరమని అన్నారు. ఇవాళ సీఎం రేవంత్ రెడ్డి నీళ్లు-నిజాలు కార్యక్రమంలో కేసీఆర్, హరీశ్ రావులపై తీవ్ర ఆరోపణలు చేయడం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే హరీశ్ రావు కౌంటర్ ఇచ్చారు. కేసీఆర్ తెలంగాణకు ఎంత మేలు చేశారో, కృష్ణా జలాల పునఃపంపిణీ సాధించి అంతే మేలు చేశారని, ఆయనను విమర్శించడం సూర్యుడిపై ఉమ్మేయడమేనని హరీశ్ రావు వ్యాఖ్యానించారు.

**కేసీఆర్‌ను కసబ్‌తో పోల్చడమా?**

సభకు వస్తే కేసీఆర్‌ను అవమానించబోమని చెబుతూనే, మరోవైపు ఆయనను ముంబై ఉగ్రవాది కసబ్‌తో పోల్చడం రేవంత్ రెడ్డి సంస్కారహీనతకు నిదర్శనమని హరీశ్ రావు మండిపడ్డారు. "ప్రాణాలకు తెగించి, కాంగ్రెస్ మెడలు వంచి తెలంగాణ సాధించిన మహనీయుడు కేసీఆర్. అలాంటి వ్యక్తిని కసబ్‌తో పోల్చిన మీకు సంస్కారం, మర్యాద అనే పదాలకు అర్థం తెలుసా? మీకు తెలిసిందల్లా అనాగరిక భాష, అసభ్య పదజాలం, బూతు ప్రసంగాలే" అని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కేసీఆర్‌ను, తనను ఉరితీయాలని, రాళ్లతో కొట్టాలని వ్యాఖ్యలు చేస్తూనే, మర్యాద పాటిస్తానని సుద్దులు చెప్పడం రేవంత్ ద్వంద్వ వైఖరికి నిదర్శనమని అన్నారు. "ఆవు తోలు కప్పుకున్న తోడేలు మీరు" అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

**జలవివాదాలపై అబద్ధాల ప్రచారం**

కృష్ణా జలాల్లో కేసీఆర్ 299 టీఎంసీలకు ఒప్పుకున్నారని రేవంత్ రెడ్డి చెప్పడం సిగ్గుచేటని, అది పచ్చి అబద్ధమని హరీశ్ రావు కొట్టిపారేశారు. "కేసీఆర్ గారు 299 టీఎంసీలకు ఒప్పుకుంటే, రాష్ట్రం ఏర్పడిన 42 రోజుల్లోనే 811 టీఎంసీలను పునఃపంపిణీ చేయాలని కేంద్రానికి ఎందుకు లేఖ రాశారు? ఆనాడు మొత్తం నీటిలో 69 శాతం వాటా తెలంగాణకు దక్కాలని కేసీఆర్ డిమాండ్ చేసిన విషయం మీకు తెలియదా?" అని ప్రశ్నించారు.

కేంద్రం స్పందించకపోతే సుప్రీంకోర్టుకు వెళ్లారని, బ్రిజేష్ ట్రైబ్యునల్ తుది తీర్పు వచ్చే వరకు 50:50 నిష్పత్తిలో నీటి పంపిణీ జరపాలని 28 లేఖలు రాసి, అపెక్స్ కౌన్సిల్ సమావేశాల్లో కేంద్రాన్ని నిలదీసిన ఘనత కేసీఆర్‌దని గుర్తు చేశారు. సెక్షన్ 3 ద్వారా కృష్ణా జలాల పునఃపంపిణీ చేస్తామని కేంద్రం హామీ ఇవ్వడంతోనే సుప్రీంకోర్టు నుంచి కేసు వెనక్కి తీసుకున్న నిజాన్ని ఎందుకు దాచిపెడుతున్నారని నిలదీశారు. ఈ మేరకు అపెక్స్ కౌన్సిల్ సమావేశపు మినిట్స్‌ను ప్రదర్శిస్తూ, వాటిని చదువుకోవాలని రేవంత్‌కు సవాల్ విసిరారు.

**రహస్య కమిటీపై సూటి సమాధానమేది?**

పోలవరం, నల్లమలసాగర్ విషయంలో తాను అడిగిన ప్రశ్నలకు సూటిగా సమాధానం చెప్పకుండా, రేవంత్ రెడ్డి డొంకతిరుగుడు మాటలు మాట్లాడుతున్నారని హరీశ్ రావు ఆరోపించారు. "గోదావరి బేసిన్‌పై సుప్రీంకోర్టులో పోరాడుతామని చెబుతూనే, ఢిల్లీలో రహస్యంగా కమిటీ ఎందుకు వేశారు? ఆ విషయాన్ని ప్రజల నుంచి ఎందుకు దాచిపెట్టారు? కమిటీ వేయడమంటేనే ఆంధ్రప్రదేశ్ జలదోపిడికి తలుపులు బార్లా తెరవడం" అని ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు.

**అజ్ఞానంతో మాట్లాడుతున్నారు**

అన్ని నదుల నీళ్లు జూరాలకే వస్తాయని, కొత్తగా శ్రీశైలంకు వచ్చేదేముందని సీఎం మాట్లాడటం ఆయన అజ్ఞానానికి పరాకాష్ఠ అని హరీశ్ రావు ఎద్దేవా చేశారు. "తుంగభద్ర అనే నది ఉందని మీకు తెలుసా? దాని ద్వారా ఏటా 450-600 టీఎంసీల నీరు శ్రీశైలంకు వస్తుందనే కనీస అవగాహన కూడా లేదా?" అని ప్రశ్నించారు. ఈ ఏడాది జూరాలపై ఆధారపడ్డ ప్రాజెక్టుల కింద 5.50 లక్షల ఎకరాలకు కాంగ్రెస్ ప్రభుత్వమే పంట విరామం ప్రకటించి, శ్రీశైలంపై ఆధారపడ్డ కల్వకుర్తికి 2.80 లక్షల ఎకరాలకు నీళ్లు ఇస్తున్న విషయాన్ని గుర్తుచేశారు.

**పాలమూరు ప్రాజెక్టుకు ద్రోహం**

పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుపై ఎన్జీటీలో కేసులు వేయించింది కాంగ్రెస్ ప్రభుత్వం కాదా అని హరీశ్ రావు ప్రశ్నించారు. "బీఆర్ఎస్ ప్రభుత్వం 90 టీఎంసీలకు డీపీఆర్ పంపి 7 అనుమతులు తెచ్చింది. మీరు అధికారంలోకి వచ్చిన రెండేళ్ల ఒక నెలలో ఒక్క అనుమతి తేలేకపోయారు. పైగా డీపీఆర్‌ను వెనక్కి వచ్చేలా చేశారు. ఇదేనా మీ సమర్థత?" అని నిలదీశారు.

# ఆపరేషన్ సిందూర్‌లో డీఆర్‌డీవో నిర్ణయాత్మక పాత్ర

- మొదటి పేజి తరువాయి

డీఆర్‌డీవో 68వ వార్షికోత్సవ సందర్భంగా గురువారం ఆయన దిల్లీలో సంస్థ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించారు. డీఆర్‌డీవో మన సాయుధ బలగాలకు అత్యాధునిక ఆయుధాలు సమకూరుస్తూ స్వదేశీ రక్షణ పాటవాన్ని ఇనుమడింపజేస్తోందని కొనియాడారు. ప్రైవేటు రంగ పరిశ్రమలు, విద్యాసంస్థలు, అంకుర సంస్థలతో కలిసి డీఆర్‌డీవో పకడ్బందీ స్వదేశీ రక్షణోత్పత్తి వ్యవస్థను నిర్మించిందని వివరించారు. డీప్ టెక్, మలితరం సాంకేతికతలలో దూసుకుపోవడానికి సమాయత్తమైందని తెలిపారు.

**రూ.1.82 లక్షల కోట్ల మూలధన కాంట్రాక్టులపై రక్షణ శాఖ సంతకాలు**

దిల్లీ: సాయుధ బలగాల ఆధునికీకరణ కోసం ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025-26)లో ఇప్పటివరకూ రక్షణ మంత్రిత్వ శాఖ రూ.1.82 లక్షల కోట్ల విలువైన మూలధన కాంట్రాక్టులపై సంతకాలు చేసిందని కేంద్ర ప్రభుత్వం గురువారం ఓ ప్రకటనలో వెల్లడించింది. 2025 జనవరి నుంచి డిసెంబరు చివరి వరకూ రూ.3.84 లక్షల కోట్ల విలువైన క్యాపిటల్ అక్విజిషన్ ప్రతిపాదనలకు రక్షణ కొనుగోళ్ల మండలి (డీఏసీ) ఆమోదం తెలిపిందని కూడా పేర్కొంది. రక్షణ రంగంలో దేశీయంగా ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచడం ద్వారా సాయుధ దళాల పోరాట సన్నద్ధతను హెచ్చించేందుకు ఇవి దోహదపతాయని వివరించింది.

# గవర్నర్‌కు సీఎం నూతన సంవత్సర శుభాకాంక్షలు- లోక్ భవన్‌లో మర్యాదపూర్వక భేటీ

- మొదటి పేజి తరువాయి

అందించి శాలువా కప్పారు. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు మంత్రులు జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, సీతక్క, అజారుద్దీన్, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి(సీఎస్) కె.రామకృష్ణారావు, మాజీ సీఎస్ శాంతికుమారి, పలువురు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, పాఠశాలల విద్యార్థులు, కళాకారులు, పలువురు ప్రముఖులు నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పారు. లోక్ భవన్‌లో గవర్నర్ కేక్ కట్ చేశారు. వేద పండితులు గవర్నర్ దంపతులను ఆశీర్వదించారు. 2026లో రాష్ట్ర ప్రజలందరూ ఆరోగ్యంగా, సంతోషంగా, సురక్షితంగా, సుసంపన్నంగా ఉండాలని గవర్నర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ కార్యదర్శి ఎం.దానకిశోర్ పాల్గొన్నారు.

లోక్ భవన్ నుంచి సచివాలయానికి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి సీఎస్ కె.రామకృష్ణారావు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఆరో అంతస్తులోని కార్యాలయంలో ముఖ్యమంత్రిని కలిసేందుకు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వివిధ కార్పొరేషన్ల ఛైర్మన్లు, ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, పలు సంఘాల ప్రతినిధులు భారీగా తరలివచ్చారు. సీఎంకు శుభాకాంక్షలు తెలిపిన వారిలో మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, సీతక్క, అజారుద్దీన్, డీజీపీ శివధర్‌రెడ్డి, ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు వికాస్‌రాజ్, సందీప్‌కుమార్ సుల్తానియా తదితరులున్నారు.

**టీయూడబ్ల్యూజే డైరీని ఆవిష్కరించిన సీఎం**

తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం(టీయూడబ్ల్యూజే) ప్రతినిధుల బృందం ముఖ్యమంత్రిని కలిసి శుభాకాంక్షలు తెలిపింది. సంఘం రూపొందించిన 2026 మీడియా డైరీని సీఎం ఆవిష్కరించారు. జర్నలిస్టుల సంక్షేమానికి తాము కట్టుబడి ఉన్నామని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చెప్పారు. ఈ కార్యక్రమంలో మీడియా అకాడమీ ఛైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, ఐజేయూ మాజీ అధ్యక్షుడు దేవులపల్లి అమర్, ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కె.విరాహత్ అలీ, ప్రధాన కార్యదర్శి కె.రాంనారాయణ, కార్యదర్శి వై.నరేందర్‌రెడ్డి, ఉప ప్రధాన కార్యదర్శి కల్కూరి రాములు, జాతీయ కార్యవర్గ సభ్యుడు కె.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. అనంతరం జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు సచివాలయంలో సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# కేసీఆర్, హరీశ్‌ల సంతకాలు తెలంగాణ పాలిట మరణ శాసనం

- మొదటి పేజి తరువాయి

తెలిపారు. 'పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టును జూరాల నుంచి శ్రీశైలానికి మార్చినపుడు మంత్రి మండలి అనుమతి తీసుకోలేదు. ప్రాజెక్టు కట్టే స్థలం పేరు మారింది.. అంచనాలు మారాయి. ఇక్కడే భారీ అవినీతికి పునాదులు పడ్డాయి. రూ.వేల కోట్లు, కమీషన్లు ఎవరింటికి వెళ్లాయి' అని ప్రశ్నించారు. గత 25 ఏళ్లుగా కేసీఆర్, హరీశ్‌రావు, కేటీఆర్ అబద్ధాలతో బతుకుతున్నారని, భారాసను బతికించుకునేందుకు నీటి సెంటిమెంట్‌ను ముందుకు తీసుకువస్తున్నారని పేర్కొన్నారు. తాము భారాస హయాంలో జరిగిన అన్యాయాన్ని, పొరపాట్లను సరిదిద్దుకుంటూ ముందుకు వెళ్తున్నామని వివరించారు. శాసనసభలో బలమైన వాదనలు వినిపిద్దామని, ఎవరినీ కించపరచవద్దని సూచించారు. శాసనసభ సమావేశాలకు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు గైర్హాజరు కావద్దని, నూరుశాతం హాజరు ఉండాలని స్పష్టం చేశారు. "కేంద్రం వద్ద జరిగిన హైపవర్ కమిటీ సమావేశంలో తెలంగాణ సీఎంగా కేసీఆర్, నీటిపారుదలశాఖ మంత్రిగా హరీశ్‌రావు తెలంగాణకు 34శాతం(299 టీఎంసీలు), ఏపీకి 66శాతం(512 టీఎంసీలు) వాటాకు అంగీకరిస్తూ ఒప్పందం చేసుకున్నారు. ట్రైబ్యునల్ కేటాయింపులు చేసే వరకు ఇదే విధంగా వాడుకుంటామంటూ 2020లో సంతకాలు చేశారు. ఆ విధంగా శాశ్వతంగా తెలంగాణకు నష్టం చేశారు. ఏపీ 512 టీఎంసీలు వాడుకునేందుకు శాశ్వతహక్కు కల్పించారు. 21 ఏళ్లు గడుస్తున్నా నీటి కేటాయింపులపై తీర్పు రాలేదు. ఎన్నేళ్లకు వస్తుందో తెలియదు. తీర్పువచ్చే వరకు కొనసాగిస్తామని చెప్పడంతో ఏపీకి అలుసుగా మారింది. అంతర్జాతీయ జలవిధానం ప్రకారం పరీవాహకప్రాంత ప్రకారం నదీజలాల కేటాయింపు చేయాలి. ఈ లెక్కన తెలంగాణకు 71శాతం.. ఏపీకి 29 శాతం కేటాయింపులు ఉండాలి. ఆ ప్రకారం తెలంగాణకు 555 టీఎంసీలు కావాలని అప్పట్లో వాదించలేదు. కృష్ణానదిలో నీటిలభ్యత 1,005 టీఎంసీలు అని చెప్పినందున.. తెలంగాణకు 763 టీఎంసీలు, ఏపీకి 287 టీఎంసీలు ఇవ్వాలని మేం స్పష్టం చేశాం. ఈ దెబ్బతో ఏపీ ఉక్కిరిబిక్కిరి అయింది. ఏపీ ప్రతిపక్షనేత జగన్.. ఇటీవల చంద్రబాబుకు లేఖరాసి తెలంగాణ సమర్థంగా వాదన వినిపిస్తోందన్నారు. ఏపీ సరిగా ఎదుర్కోవడం లేదని చెప్పారు. తెలంగాణ హక్కులు సాధించుకోకుండా కిరణ్‌కుమార్‌రెడ్డి తయారు చేసిన పేపర్‌పై కేసీఆర్, హరీశ్‌రావు సంతకాలు పెట్టారు.

**మరో రూ.84 వేల కోట్లు ఖర్చు చేసినా పూర్తవుతుందన్న ఆశల్లేవ్**

గోదావరి బేసిన్‌లో తుమ్మిడిహెట్టి వద్ద ప్రాజెక్టును రీడిజైన్ చేసి రూ.38,500 కోట్ల అంచనాను రూ.1.5లక్షల కోట్లకు పెంచినట్లే... పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును జూరాల నుంచి శ్రీశైలానికి మార్చారు. మూడు స్టేజీలకు బదులు ఐదు.. 22 పంపులకు బదులు 37 పంపులు చేశారు. జూరాల నుంచి శ్రీశైలానికి తరలించి రూ.32,200 కోట్లు ఖర్చుచేశారు. ఇప్పుడు మరో రూ.84 వేల కోట్లు ఖర్చు చేసినా పూర్తవుతుందన్న ఆశల్లేవు. మరోవైపు పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు కొత్త ప్రాజెక్టు అని ఏపీ కేసు వేసింది. నది నీటిని బేసిన్ లోపల వాడుకోవాలి. అవతలికి తరలించకూడదు. కానీ ఏపీ ప్రభుత్వం కృష్ణాబేసిన్ నీటిని పెన్నా బేసిన్‌కు తరలిస్తోంది. దీన్ని నిలిపివేయాలని కేసీఆర్ నాడు వాదించలేదు.

దోపిడీ తెలుస్తుందనే నాడు డీపీఆర్ సిద్ధం చేయలేదు..

పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును జూరాల నుంచి శ్రీశైలానికి మార్చి నాటి పాలకులు 2023 వరకు డీపీఆర్ సిద్ధం చేయలేదు. ఎందుకంటే అంచనాలు రూ.78 వేల కోట్లకు పెరిగిన విషయం ప్రజలకు తెలుస్తుందని... లిఫ్టుల పేరిట దోపిడీ బయటకు వస్తుందని. 2019లో బహిరంగ విచారణ చేయలేదు. సుప్రీంకోర్టు ముందు సాగునీటి ప్రాజెక్టు కాదు. తాగునీటి ప్రాజెక్టు అని చెప్పింది. దీంతో సుప్రీంకోర్టు 7.15 టీఎంసీల మేరకే పనులు చేయాలని, వ్యవసాయ వినియోగానికి నిర్మాణాలు చేపట్టవద్దని చెప్పింది. దీంతో వేల కోట్లు ఖర్చుచేసిన ప్రాజెక్టు నిలిచిపోయింది. కేవలం కాంట్రాక్టు కమీషన్ల కోసం తాగునీటి ప్రాజెక్టుగా చిత్రీకరించారు.

ప్రాజెక్టు పూర్తిచేసేందుకు ముందుకు వెళ్తున్నాం

చిన్న నీటి వనరుల్లో ఆదా కారణంగా 45 టీఎంసీలు, పట్టిసీమ ద్వారా కృష్ణాడెల్టాకు 80 టీఎంసీల తరలింపు నేపథ్యంలో 90 టీఎంసీలకు అనుమతి ఇవ్వాలని పిటిషన్ వేశాం. ప్రధాని కృషి సించాయీ యోజన కింద అనుమతిస్తే కేంద్రం 60 శాతం, రాష్ట్రం 40 శాతం నిధులు భరించాల్సి ఉంటుంది. ఈ మేరకు అనుమతి ఇవ్వాలని, సహాయం చేయాలని కేంద్రాన్ని పలుమార్లు కోరాం. పర్యావరణ అనుమతులు, నీటి కేటాయింపులు ఉంటేనే చేస్తామని చెప్పారు. అందుకే చెరువులు, కుంటల డేటాను క్లస్టర్ల వారీగా ఇస్తామని చెప్పాం. రూ.84 వేల కోట్ల ప్రాజెక్టుకు కేంద్రం 60శాతం నిధులిస్తే తద్వారా పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును ప్రణాళికాబద్ధంగా పూర్తిచేయాలని ముందుకు వెళున్నాం. అనుమతులు ఉంటే ప్రాజెక్టుకు 7.5 శాతం వడ్డీతో 30-40 ఏళ్ల కాలపరిమితితో టర్మ్ లోన్లు వస్తాయి. తొలివిడతలో 45 టీఎంసీలు, మరో విడతలో 45 టీఎంసీలతో బలమైన వాదనతో ముందుకు వెళ్తున్నాం.

శాసనసభలో చర్చకు వచ్చేందుకు జంకుతున్నారు

భారాస హయాంలో నీటి అన్యాయం, నిధుల దోపిడీ జరిగింది. అందుకే శాసనసభలో చర్చకు హాజరయ్యేందుకు జంకుతున్నారు. చర్చలో ప్రతి కాగితాన్ని సభ ముందు పెడతాం. కృష్ణా జలాల్లో జరిగిన అన్యాయం, దోపిడీపై విచారణ చేయించేందుకు టీవోఆర్ సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించా. అందుకే కృష్ణా నదిపై చర్చను వదిలేసి.. హరీశ్‌రావు బనకచర్ల, నల్లమల, గోదావరి ప్రాజెక్టులపై మాట్లాడుతున్నారు.

**ఆయన తెలంగాణ ప్రాజెక్టులపై అవగాహన కలిగిన అధికారి**

ఆదిత్యానాథ్ దాస్ ఉమ్మడి రాష్ట్రంలో 2007 నుంచి 2014 వరకు తెలంగాణ సాగునీటి ప్రాజెక్టులకు కార్యదర్శిగా ఉన్నారు. తెలంగాణలో ఎన్నో ప్రాజెక్టుల నిర్మాణానికి అనుమతులు ఇచ్చారు. తెలంగాణ ప్రాజెక్టులపై అవగాహన ఉన్నందునే సలహాదారుగా నియమించాం. ఆయన ఏపీ కాదు.. తెలంగాణకాదు.. బిహార్‌కు చెందిన వ్యక్తి. ఆయన ఎవరికీ చుట్టం కాదు. సీనియర్ ఐఏఎస్ అధికారి. ఆయన్ను తొలగిస్తే తాము చేసిన దొంగతనం బయట పడకుండా ఉంటుందని హరీశ్‌రావు ఆరోపణలు చేస్తున్నారు" అని రేవంత్‌రెడ్డి అన్నారు.

## కృత్రిమ మేధ ప్రయోజనాలు అందరికీ అందాలి

- మొదటి పేజి తరువాయి

వంటి ప్రక్రియలు కృత్రిమమేధ అభివృద్ధికి మరింతగా తోడ్పడతాయన్నారు. సాంకేతిక పరిజ్ఞానం అందిపుచ్చుకోవడమే కాక దాని సాయంతో తీరైన భవితవ్యాన్ని నిర్మించుకునేందుకు ప్రభుత్వం పారిశ్రామికవేత్తలు, విద్యావేత్తలతో కలిసి పనిచేస్తోందని ముర్ము తెలిపారు. పాఠశాలల్లో కృత్రిమ మేధకు ప్రోత్సాహం అందించి బడిపిల్లల్ని సాంకేతిక పరిజ్ఞాన రంగంలో నాయకులుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ఇది లక్షలమంది విద్యార్థులకు మేలు చేయడంతోపాటు వారి సామర్థ్య మెరుగుదలకు దోహదపడుతుందని చెప్పారు. సామాజిక, ఆర్థిక, సాంకేతిక అవరోధాలను అధిగమించడానికి కృత్రిమ మేధ ఉపయోగపడాలన్నారు.

## నదీ జలాలపై సీఎంకు అవగాహన లేదు

- మొదటి పేజి తరువాయి

కృష్ణా నదిలో తెలంగాణకు ఉన్న హక్కులను కేఆర్ఎంబీకి ఎలా ధారాదత్తం చేశారో వివరిస్తారా? గత రెండేళ్లలో ఈ ప్రభుత్వం ఒక్క ఎకరానికైనా అదనంగా సాగునీరు అందించిందా? ఒక్క చెరువునైనా బాగు చేసిందా" అని ప్రశ్నించారు.

**అసెంబ్లీలో పీపీటీ అవకాశం ఇవ్వాల్సిందే**

"2016 మార్చి 31న కేసీఆర్ శాసనసభలో పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చినప్పుడు.. ఇదే కాంగ్రెస్ పార్టీ దాన్ని బాయ్‌కాట్ చేసి.. ఇది పార్లమెంటరీ సంప్రదాయాలకు విరుద్ధమని విమర్శించింది. అప్పుడు తప్పు అన్న కాంగ్రెస్ పార్టీకి.. ఈరోజు అదే పద్ధతి సరైనదిగా ఎలా మారింది? ప్రజాస్వామ్యాన్ని గౌరవించే ప్రభుత్వమైతే.. పీపీటీ విషయంలో ప్రధాన ప్రతిపక్షానికి సమాన అవకాశం ఇవ్వాల్సిందే. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో సాగునీటి రంగంలో వైఫల్యాలు చోటుచేసుకున్నాయి. శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ సొరంగం కూలి.. 8మంది కార్మికులు మరణించిన ఘటనలో ఇప్పటికీ కొందరి మృతదేహాలను వెలికి తీయలేదు. సుంకిశాల ప్రాజెక్ట్ కూలినా.. సరైన సమాధానం చెప్పలేని దుస్థితి. ఆ ఘటనకు బాధ్యులైన ఇంజినీరింగ్ సంస్థను బ్లాక్‌లిస్ట్ చేయాలని హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డ్ సిఫార్సు చేసినప్పటికీ.. ఆ సంస్థపై చర్యలు తీసుకోలేదు. వట్టెం పంప్ హౌస్ మునిగిపోతుంటే చేతులు కట్టుకున్న ప్రభుత్వం ఇది" అని విమర్శించారు."ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా భారాసను అణచివేయడం ఎవరికీ సాధ్యం కాదు" అని కేటీఆర్ అన్నారు.

## డ్రంకెన్ డ్రైవ్లో 2731 మంది అరెస్ట్

- మొదటి పేజి తరువాయి

పోలీసులు అదుపు లోకి తీసుకున్నారు. హైదరాబాద్ పరిధిలోని ఎక్కువగా 1198 మంది ఉండటం గమనా ర్హం. సైబరాబాద్ లో 928 మంది, రాచకొండ పరిధిలో 605 మంది డ్రంకెన్ డ్రైవ్ లో పట్టు బడ్డారు. వీళ్లందరిపైనా పోలీసులు కేసులు నమోదు చేశారు. ఇవాళ కోర్టులో హాజరు పర్చారు. వనస్థలిపురంలో డ్రంక్ అండ్ డ్రైవ్ లో మద్యం మత్తులో వ్యక్తి హల్చల్ చేశాడు. తనను ఓ కానిస్టేబుల్ కొట్టడాని రోడ్డు పైవాహ నాలకు అడ్డంగా పడుకొని నిరసన తెలిపాడు. తాను బైక్ నడకపకపోయినా తనపై చేయిచేసు కున్నాడంటూ ఆందోళనకు దిగాడు. పీక పెట్టి చెక్ చేయడంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రోడ్డుపై కొద్ది సేపు హల్చల్ చేయడంతో ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడింది. దీంతో పోలీసులు అతడిని పక్కకు తీసుకెళ్లారు.

## ఈ ఏడాది 12 వందేభారత్ స్లీపర్ రైళ్లు

- మొదటి పేజి తరువాయి

వైష్ణవ్ తెలిపారు. వందేభారత్ స్లీపర్‌లో థర్డ్ ఏసీలో టికెట్ ధర (ఆహారంతో కలిపి) సుమారు రూ.2,300, సెకెండ్ ఏసీలో సుమారు రూ.3 వేలు, ఏసీ ప్రథమ శ్రేణిలో సుమారు రూ.3,600 ఉంటుందన్నారు. మధ్య తరగతిని దృష్టిలో పెట్టుకొని టికెట్ ధరలు నిర్ణయించినట్లు చెప్పారు. ఆరు నెలల్లో మరో ఎనిమిది రైళ్లు సిద్ధమవుతాయని, ఈ ఏడాదిలో మొత్తం 12 రైళ్లు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. 11 థర్డ్ ఏసీ, నాలుగు సెకెండ్ ఏసీ, ఒక ఫస్ట్ ఏసీ పెట్టెలుండే ఈ రైల్లో 823 మంది ప్రయాణించవచ్చు. గంటకు 180 కి.మీ. గరిష్ఠ వేగంతో వెళ్లేందుకు వీలుగా రైలును తయారుచేసినా ప్రస్తుతానికి దీనిని 120-130 కి.మీ. వేగంతో నడిపిస్తారు.

## తనకు ప్రధాని ఆశీస్సులున్నాయంటూ ఈ-మెయిల్స్... కేసు నమోదు చేసిన సీబీఐ

ప్రధాని మోదీ పేరును దుర్వినియోగం చేసిన దిల్లీ వాసిపై సీబీఐ కేసు

యుద్ధ విమాన ఇంజిన్ల తయారీకి ప్రధాని ఆశీస్సులున్నాయని ప్రచారం

ఇస్రో, డీఆర్‌డీవో, హెచ్‌ఏఎల్ వంటి సంస్థలకు ఈ-మెయిల్స్ పంపిన నిందితుడు

ప్రధానమంత్రి కార్యాలయం ఫిర్యాదుతో రంగంలోకి దిగిన దర్యాప్తు సంస్థ




తనకు ప్రధాని నరేంద్ర మోదీ ఆశీస్సులు ఉన్నాయని, స్వదేశీ యుద్ధ విమానాల ఇంజిన్ల తయారీలో సహాయం చేస్తానని చెప్పి పలు రక్షణ, పరిశోధన సంస్థలకు ఈ-మెయిల్స్ పంపిన వ్యక్తిపై కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ) కేసు నమోదు చేసింది. ప్రధానమంత్రి కార్యాలయం (పీఎంఓ) చేసిన ఫిర్యాదు మేరకు ఈ చర్యలు తీసుకుంది. వివరాల్లోకి వెళితే, దిల్లీలోని వసంత్ కుంజ్ ప్రాంతానికి చెందిన నిశిత్ కోహ్లీ అనే వ్యక్తి ఈ వ్యవహారానికి పాల్పడినట్లు సీబీఐ గుర్తించింది. నిందితుడు 2024 అక్టోబరు నుంచి డిసెంబరు మధ్య కాలంలో డీఆర్‌డీవో, ఇస్రో, హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్‌ఏఎల్) వంటి కీలక సంస్థలతో పాటు అమెరికాలోని పెంటగాన్‌కు చెందిన ఓ నేవీ అధికారికి కూడా ఈ-మెయిల్స్ పంపాడు. ప్రధాని ప్రిన్సిపల్ సెక్రటరీ పీకే మిశ్రా తన అర్హతలను ధ్రువీకరించారని, ఈ ప్రాజెక్టుకు ప్రధాని మోదీ ఆశీర్వాదం ఉందని ఆ మెయిల్స్‌లో పేర్కొన్నాడు. ఈ ఈ-మెయిల్స్‌ను గుర్తించిన పీఎంఓ అధికారులు, ప్రధాని పేరును వ్యక్తిగత, వృత్తిపరమైన ప్రయోజనాల కోసం దుర్వినియోగం చేస్తున్నారని భావించి సీబీఐకి ఫిర్యాదు చేశారు. దీనిపై కేసు నమోదు చేసిన సీబీఐ, నిందితుడిపై భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్), ఐటీ చట్టంలోని సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించింది. ఈ చర్యల వెనుక నిందితుడి అసలు ఉద్దేశాలను తెలుసుకునే పనిలో అధికారులు ఉన్నారు.

# అభివృద్ధికి మారుపేరు, స్వర్గీయ మాజీ మంత్రి, చెరుకు, ముత్యం రెడ్డి



**జనవరి 01 (సీ కే న్యూస్) చేగుంట:** చేగుంట మండల కేంద్రంలో, ప్రజా సేవకులు అభివృద్ధికి మారుపేరు స్వర్గీయ మాజీ మంత్రివర్యులు మాజీ దుబ్బాక శాసనసభ సభ్యులు కీ.శే.శ్రీ చెరుకు ముత్యం రెడ్డి, 80వ జన్మదిన రోజు వేడుకలు చేగుంట గాంధీ చౌరస్తా వద్ద మండల కాంగ్రెస్ పార్టీ వారి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, మండల మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, ఎండి ముజామిల్, స్టాలిన్ నర్సింలు, ఫకీర్ నాయక్, చేగుంట సర్పంచ్ స్రవంతి సతీష్, వడియారం సర్పంచ్ అంకన్నగారి సాయి కుమార్ గౌడ్, చిన్న శివునూరు ఉపసర్పంచ్ బొల్ల ప్రశాంత్, రాంపూర్ ఉపసర్పంచ్ శ్రీశైలం, సీనియర్ నాయకులు, అయిత పరంజ్యోతి, పుర్ర ఆగం,మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులుఎం,శ్రీనివాస్,జనరల్ సెక్రటరీ మహేష్, యువ నాయకులు సశీద్రుగు శ్రీకాంత్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మోహన్ నాయక్, ఉపాధ్యక్షులు మద్దూరి రాజు, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు అశోక్, రాజకుమార్, ప్రతాప్ గౌడ్,పోతంపల్లి ఎండి.అలీ, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత.

- రోడ్డు భద్రతపై విస్తృత ప్రచారం చేపట్టాలి.
- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),జనవరి 01,**
జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల ను పురస్కరించుకుని జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో ముద్రించిన రోడ్డు భద్రతకు సంబంధించిన పోస్టర్లు, ఫ్లెక్సీలను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ గురువారం ఐడీఓసి కార్యాలయం లోని కలెక్టర్ ఛాంబర్‌లో ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలను నివారించాలంటే రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాల్సిన అవసరం ఉందన్నారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను కట్టుబాటుగా పాటించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, వాహనాల్లో ప్రయాణించే ప్రతి ఒక్కరూ సీట్‌బెల్ట్ వినియోగించాలని సూచించారు. అలాగే మద్యం సేవించి వాహనాలు నడపరాదనే అంశంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, ప్రధాన కూడళ్లలో రోడ్డు భద్రతా సందేశాలతో కూడిన బ్యానర్లు, పోస్టర్లు, ఫ్లెక్సీలను ప్రదర్శిస్తూ సమర్థవంతమైన అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి వెంకటరమణ, జిల్లా ఆర్టిఏ అధికారి జోషి, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు మనోహర్, వెంకట పుల్లయ్య, తదితరులు, రవాణా శాఖకు చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బూర్గంపాడు ప్రెస్ క్లబ్ మీడియా వెల్ఫేర్ సొసైటీ నూతన సంవత్సర వేడుకలు..




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 01,** బూర్గంపాడు ప్రెస్ క్లబ్ మీడియా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యం లో నూతన సంవత్సర వేడుకలు ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ చెన్నం హనుమంతరావు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐ.టీ.సీ కాంట్రాక్టర్ ప్రెసిడెంట్ పాకాల దుర్గా ప్రసాద్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఇంగువ రమేష్, ఐ.టి.సీ కాంట్రాక్టర్ మహేష్ రెడ్డి హాజరయ్యారు.

ఈ సందర్భంగా అతిథులు క్లబ్ సభ్యులతో కలిసి కేక్ కట్ చేసి, స్వీట్లు పంచి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జరిగిన సభలో వారు మాట్లాడుతూ, సమాజంలో విలేకరుల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. ప్రజల సమస్యలను నిస్పక్షపాతంగా, నిజాయితీతో వెలుగులోకి తీసుకురావడమే జర్నలిస్టుల ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు.

మీడియా అనేది ప్రజల స్వరం అని, అధికార యంత్రాంగం మరియు ప్రజల మధ్య వారధిగా విలేకరులు పనిచేయాలని సూచించారు. ఎలాంటి ఒత్తిళ్లకు లోనుకాకుండా నిజమైన వార్తలను ప్రజల ముందుకు తీసుకురావాలని క్లబ్ సభ్యులకు సూచించారు. అలాగే, మీడియా సంక్షేమం కోసం ప్రెస్ క్లబ్ మీడియా వెల్ఫేర్ సొసైటీ చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమని అన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు, చెన్నం. హనుమంతరావు, కార్యదర్శి మాజేటి రామకృష్ణ, సాయి కౌశిక్, రవికుమార్, సుధీర్,జీవన్, పాటు ముంతాజ్, రాజేష్ రెడ్డి, భరత్ కుమార్, పొగాకు లక్ష్మణ్, రామకృష్ణ, శ్రీనివాస్ రెడ్డి, వంశీ, నజీర్ భాష, నిజం శివ,, నవీన్, వెంకట్, మడకం లక్ష్మణ్, పలువురు సభ్యులు పాల్గొన్నారు. నూతన సంవత్సరంలో క్లబ్ మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తుందని నిర్వాహకులు తెలిపారు..

# ధర్మసాగర్ పునీత అంతోని వారి దేవాలయంలో నూతన సంవత్సర భక్తి పూజ వేడుకలు





**సి కె న్యూస్ జనవరి 1 గురువారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్:** స్థానిక ధర్మసాగర్ పునీత అంతోని వారి దేవాలయంలో రెవరెండ్ ఫాదర్ ఆరోగ్య జోజి బాబు ఆధ్వర్యంలో నూతన సంవత్సర భక్తి పూజ వేడుకలు నిర్వహించినారు.ఫాదర్ ఆరోగ్య జోజి బాబు భక్తి పూజ ప్రారంభంలో ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియపరిచినారు.మనం గత సంవత్సరంలో కష్టాలు, నష్టాలు పడినాము వాటిని వదిలి నూతనమైన కొత్త సంవత్సరంలో అడిగినము, మన మనసులో ఉన్న పాతను వదిలి, కొత్త నైనా పద్ధతిని ఎంచుకొని మానవులందరూ ముందుకు సాగాలి.బైబిల్ వాక్యం చెప్పినట్లుగా పౌలు లాగా తన పాత జీవితం మరచి, కొత్త జీవిత స్వభావానికి చేరి తన హృదయము దేవునికి సాక్ష్యం తెలియపరిచినారు. ఎఫిసియులకు వ్రాసిన లేక, 4వ అధ్యాయం ,22 ,23 ,24 ,25,అధ్యాయాల్లో వాక్యం ఏం చెబుతుంది అంటే పాత స్వభావం విడచి నూతనమైన కొత్త స్వభావాన్ని ఎంచుకో, నీవు ఎవరి వద్దనైనా ఉన్న సఖ్యతగా ఉండాలి, ప్రేమగా ఉండాలి, పాత పద్ధతిని ఎంచుకోకూడదు, యేసు మీ అందరితో ఇలా అన్నాడు.నా వాక్యం మీకు ఇస్తున్నాను, నేను వాగ్దానం ఇస్తలేను అన్నాడు, అట్లే ద్వితీయోపదేశకాండము 3అధ్యాయం తొమ్మిదవ వచనంలో భూమ్యాకాశములను మీకు ఇచ్చుచున్నాను, అంటూ మీకు నేను ఇస్తున్న మార్గములు శాపం, దీవెన ,జీవం, మరణం, ఆశీర్వాదం ,దైవ భక్తులందరికీ ఇస్తున్న, మీరు ఏమి కావాలో నిర్ణయించుకోండి,మానవాళిలో కొత్త సంవత్సరం వచ్చినప్పుడు మారు మనసు ఉండాలి, కానీ మనం అందరం చూసినట్లుగా నటిస్తాం ,మారినట్లు కానీ మన మనసులో పాత పద్ధతిని మనం తీసివేయం ,గతించిన అవమానాలు మన మనసులో ఉండకూడదు, కొత్తగా మనం మనస్సు మారితే, అప్పుడే కొత్త సంవత్సరం వచ్చినట్లు, నీవు శిశువుగా గర్భంలో నీ తల్లి కడుపులో నీవు ఉన్నప్పుడే నిన్ను నేను నా బిడ్డగా ఏర్పరచుకున్నాను ,దేవదూత కూడా మరియమ్మ నీవు ఒక కుమారుని ఖనదవు, అతనికి యేసు అని పేరు పెట్టెదవు, అని వాగ్దానం చేసింది .మత్తయి సువార్త 2 అధ్యాయంలో ఎలిజబెత్ యోసేపు తో మరియతో ఒక కుమారుణ్ణి ఖానేదరు అతనికి ఏసు అని పేరు పెట్టుము,అతనే ఈ లోక రక్షకుడు అని తెలియపరచినారు.మనం ఈ నూతన సంవత్సరంలో అడిగిడుతున్న మనకు బైబిల్ వాక్యం 3 నియమాలను సూచించింది.ఒకటి నూతన సంవత్సరం, రెండవది ఏసుని ఆత్మ ,మూడవది మరియా దివ్య మాతృత్వ పండుగ, ఈ రోజున క్రీస్తు భక్తులమైన మనం ఈరోజు జరుపుకుంటున్నశీ,లూకా సువార్త 1వ అధ్యాయంలో 32 వచనంలో ఎలిజబెత్ అమ్మ మరియమ్మతో నీవు నా వద్దకు రావడానికి నాకు ఎంతో ధన్యతగాఉంది,నీ కుమారుడు యేసు ఎంతో మహోన్నతుడని, ప్రతి క్రైస్తవ తల్లిదండ్రుల కుటుంబాలలో తెలిసిన పిల్లలందరూ తన పాత మనసును మార్చుకొని, నూతనమైన మనస్సు మార్గంలోనికి రావాలని అన్నారు. తధానంతరం విచారణ గురువు రెవరెండ్ ఫాదర్ ఆరోగ్య జోజి బాబు నూతన సంవత్సర కేకు సంఘ పెద్దలతో కూడి కట్ చేసినారు.ఈ పూజలో గాయక బృందం, ఆర్కెస్ట్రా, దైవభక్తి పాటలతో దైవ భక్తులను అలలాడించారు. ఈ నూతన సంవత్సర భక్తి పూజలో పాల్గొన్నవారు,గ్రామ ప్రజలు, దైవ భక్తులు, ఇతర గ్రామ ప్రజలు, గ్రామంలోని వివిధ పార్టీల ముఖ్య నాయకులు, చర్చి బ్రదర్స్, సిస్టర్స్, యువకులు, వృద్ధులు పిల్లలు పాల్గొన్నారు.

# సింగరేణి ప్రధాన కార్యాలయం నందు నూతన సంవత్సర వేడుకలు-2026...



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 01** సింగరేణి ప్రధాన కార్యాలయ ఆవరణలో 2026 నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంస్థ డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ , విశిష్ట అతిదిలుగా డైరెక్టర్ (పి,పి) కే.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముందుగా కార్పొరేట్ పరిధి లోని అధికారులకు, ఉద్యోగులకు, కుటుంబ సభ్యులకు, సెక్యూరిటీ డిపార్ట్మెంట్, యూనియన్ నాయకులకు కాంట్రాక్టు కార్మికులకు 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేశారు. 2025-26 ఆర్థిక సంవత్సరములో కంపనీ కి నిర్దేశించిన 72 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకొని ఇప్పటివరకు 43 మిలియన్ టన్నులు మాత్రమే ఉత్పత్తి చేసామని, మిగిలిన మూడు నెలల కాలంలో అందరి సమిష్టి కృషితో పనిచేసి, పని గంటలను సద్వినియోగం చేసుకుని, మన నిర్దేశిత లక్ష్యాలు సాధించడం కోసం ప్రతీ గని కార్మికుడు, సూపర్ వైజర్, అధికారి కృషి చేయాలని తెలిపారు. 2025 సంవత్సరం లో సంస్థ చరిత్రలో ఎన్నడూలేని విధముగా అతి తక్కువ గని ప్రమాదాలు జరిగాయని భవిష్యత్తులో నాణ్యమైన బొగ్గు ఉత్పత్తితో పాటు రక్షణ సూత్రాలు పాటిస్తూ పాటు 'ప్రమాదరహిత సింగరేణి'గా అవతరించాలని కోరారు.అలాగే మరో ముఖ్యమైన విషయం ఏమిటంటే 2030 నాటికి మన కంపెనీ 100 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని చేరుకుంటుందని, చేరుకోవాలని, అందుకు ప్రతీ సింగరేణీయుడు ముఖ్యంగా యువ కార్మికులు గట్టి దీక్షతో పనిచేయాలని, వివిధ వ్యాపార విస్తరణ చర్యల్లో విజయవంతంగా ముందుకు పోతున్న మన సంస్థ ఇలాగే అభివృద్ధి పథంలో మరో వందేళ్లపాటు కొనసాగాలని, దీని కోసం ప్రతీ కార్మికుడు, అధికారి తమను తాము సమర్థవంతంగా తీర్చిదిద్దుకోవాలని, ఇచ్చిన పని గంటలను సద్వినియోగం చేస్తూ, ఉత్పత్తి, ఉత్పాదకతతో పాటు రక్షణకు తోడ్పడాలని తెలిపారు.సింగరేణియులు వారి కుటుంబ సభ్యులందరూ ఆయురారోగ్యలతో, సుఖ శాంతుల తో వర్ధిల్లాలని తెలియజేసి కేక్ కట్ చేసి మిఠాయిలు అందజేశారు. జిఎం (పర్సనల్) వెల్ఫేర్& సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమములో డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ , డైరెక్టర్ డైరెక్టర్ (పి,పి)కే.వెంకటేశ్వర్లు గుర్తింపు సంఘం (ఏఐటియూసి) బ్రాంచ్ సెక్రటరీ ఎస్.వి. రమణ మూర్తి ప్రాతినిధ్య సంఘం (ఐఎన్‌టియూసి) సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సి.త్యాగరాజన్ , సిఎంఓఏఐ ప్రెసిడెంట్ టి.లక్ష్మీ పతి గౌడ్ కార్పోరేట్ లోని వివిధ విభాగాల జనరల్ మేనేజర్లు, అధికారులు, ఉద్యోగులు, మహిళా ఉద్యోగులు, సెక్యూరిటీ సిబ్బంధి కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు.

# 325 జర్నలిస్టు కుటుంబాల నివాస హక్కు కోసం రాజీలేని పోరాటం




- రాజ్యాంగపు నాలుగో స్తంభానికి గూడు లేదనటం భావ్యమా?
- నూతన సంవత్సరంలో మంత్రుల మనసులు మారాలని ఆకాంక్ష
- న్యాయం జరిగే వరకు ఉద్యమం ఆగదని టిడబ్ల్యూజేఎఫ్ స్పష్టం

**సి కె న్యూస్ ప్రతినిధి ఖమ్మం:** ప్రజాస్వామ్యానికి కాపలాదారులుగా నిలిచే జర్నలిస్టులకే నేడు నివాస భద్రత లేకపోవడం అత్యంత దురదృష్టకరమని, ఖమ్మంలోని 325 జర్నలిస్టు కుటుంబాల నివాస హక్కు సాధించే వరకు రాజీలేని పోరాటం కొనసాగుతుందని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్ హెచ్-2843) ఖమ్మం జిల్లా అధ్యక్షుడు టి. సంతోష్ చక్రవర్తి స్పష్టం చేశారు. ఖమ్మం ప్రెస్ క్లబ్‌లో నూతన సంవత్సరాన్ని స్వాగతిస్తూ నిర్వహించిన కేక్ కటింగ్ కార్యక్రమంలో ఆయన జర్నలిస్టులను ఉద్దేశించి మాట్లాడారు.

నూతన సంవత్సరం కేవలం క్యాలెండర్ మార్పు మాత్రమే కాదని, జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం, భద్రత కోసం మరింత దృఢమైన ఉద్యమాలకు నాంది కావాలని ఆయన అన్నారు. ఖమ్మం జిల్లాలో అర్హులైన 325 మంది జర్నలిస్టులకు 200 గజాల చొప్పున ఇళ్ల స్థలాలు కేటాయించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని, ఈ అంశాన్ని నిర్లక్ష్యం చేయడం సహించేది లేదని హెచ్చరించారు. ఇళ్ల స్థలాల అంశంలో పాలకులను, అధికారులను నిత్యం ప్రశ్నిస్తూనే ఉంటామని స్పష్టం చేశారు.

జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం సాగుతున్న పోరాటం రాజకీయ ప్రయోజనాల కోసం కాదని, వ్యక్తిగత లాభాల కోసం కూడా కాదని సంతోష్ చక్రవర్తి స్పష్టంగా తెలిపారు. ఇది సమాజానికి సేవ చేస్తున్న జర్నలిస్టుల జీవన భద్రత, వారి కుటుంబాల భవిష్యత్తు కోసం సాగిస్తున్న న్యాయపోరాటమని అన్నారు. ప్రభుత్వాలు మారినా, పాలకులు మారినా జర్నలిస్టుల సమస్యలు పరిష్కారమవకుండా కొనసాగితే ప్రశ్నించడం జర్నలిస్టు వృత్తి బాధ్యతేనని వ్యాఖ్యానించారు.

ఈ కార్యక్రమంలో భాగంగా టిడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా కోశాధికారి అరవపల్లి నగేష్ జన్మదిన వేడుకలను కూడా నిర్వహించారు. ఈ సందర్భంగా నగేష్ గారికి జిల్లా అధ్యక్షుడు నూతన సంవత్సర శుభాకాంక్షలతో పాటు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. జర్నలిస్టుల హక్కుల సాధన కోసం ఐక్యంగా, సంఘటితంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని టిడబ్ల్యూజేఎఫ్ నాయకత్వం స్పష్టం చేసింది.

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నానబాల రామకృష్ణ, కోశాధికారి అర్వపల్లి నగేష్, ఉపాధ్యక్షులు అంతోటి శ్రీనివాస్, అమరబోయిన ఉపేందర్, కాసోజు శ్రీధర్, సుధాగాని కరుణాకర్, కప్పల మధు గౌడ్, కందరపోయిన నాగకృష్ణ, సంతోష్ , సతీష్ , కొదుమూరి భద్రయ్య, ఎలుగోటి వెంకట్, కరాటే వేణు, నాయిని స్వాతి, రాంబాబు, తుమ్మలపల్లి శ్రీనివాస్, షేక్ సోందుమియా, మల్లెల శిల్ప, కుంభం రవికుమార్, మణిదీప్, దిలీప్, తనుష్, వివేక్, నవీన్, అవినాష్, షకీల్, విగ్నేష్, నరేందర్, స్వర్ణ కుమార్, కాశీరాం, అఖిల్, రఫీ, భూక్య విగ్నేష్, అశోక్, సందీప్, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు





**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి :** తిరుమలాపురం గ్రామ పంచాయతీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు. కేక్ కట్ చేసిన సర్పంచ్ &గ్రామ ఉపసర్పంచ్ చాపల మడుగు వీరబాబు, గోగుల నాగమణి

తిరుమలాపురం గ్రామ పంచాయతీ కార్యాలయంలో గురువారం నాడు నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు.సర్పంచ్ చాపలమడుగు వీరబాబుగారు గ్రామ ఉపసర్పంచ్ గోగుల నాగమణి గారు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి ఉమారాణి వార్డు సభ్యులు బండి అరుణ చాపలమడుగు మధు గ్రామ పెద్దలు గోగుల నరసింహారావు మడిపల్లి సైదులు, బండి సైదులు, మడిపల్లి మంగరావు, జ్యోతి,చింతల రామకృష్ణ, సుహాసిని,నరాల వెంకటేశ్వర్లు, మడిపల్లి రామకృష్ణ, మడిపల్లి శీను, మరీదు రామ్ లక్ష్మణ్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# చింతకాని గ్రామ పంచాయతీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు.

కేక్ కట్ చేసిన సర్పంచ్ కిలారు మనోహర్ బాబు.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి :** చింతకాని గ్రామ పంచాయతీ కార్యాలయంలో గురువారం నాడు నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు.సర్పంచ్ కిలారు మనోహర్ బాబు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రమేష్ బాబు వార్డు సభ్యులు వేల్పుల కొండాల్రావు,జలగనబోయిన కృష్ణ,పొనుగోటి బాబు,షైక్ రహమతుల్లా,కిలారు బాబురావు,మాతంగి నాగరాజు,మనోహర్ బాబు యూత్ సభ్యులు ఆడెపు శ్యామ్,షేక్ షంషుద్దీన్,నారపోగు రామ కృష్ణ,గ్రామ పంచాయితీ సిబ్బంది వేణు,రాజేష్,రామారావు,నరసింహారావు,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్న చింతకాని సర్పంచ్ కిలారు మనోహర్..



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి :ఎమ్మార్వో ఆఫీస్ కాలనీలో ఉన్నటువంటి చర్చి, మరియు చింతకాని ప్రధాన సెంటర్ లో ఉన్న చర్చ్ లలో నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొనడం జరిగింది...

అనంతరం కేక్ కట్ చేసి సంఘస్థలకు శుభాకాంక్షలు తెలిపిన చింతకాని సర్పంచ్. అనంతరం సంఘస్తులు చింతకాని సర్పంచ్ కిలారు మనోహర్ బాబును ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఒకటో వార్డు మెంబర్ ఆకాష్ మరియు 10 అవార్డు మెంబర్ మాతంగి నాగరాజు మరియు సంఘస్తులు పాల్గొనడం జరిగింది.

## అభిరామ్ ఐఏఎస్ అకాడమీ నూతన సంవత్సర క్యాలెండర్ డైరీ ని ఆవిష్కరించిన తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ & హౌసింగ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి...

- కార్యక్రమంలో పాల్గొన్న ఖమ్మం పార్లమెంటు సభ్యులు రఘురామ రెడ్డి, మువ్వ అజయ్ అజయ్ బాబు, నారపోగు వెంకట్...



తల్లాడ,జనవరి 1( సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ ):: మండల పరిధిలోని కిష్టాపురం గ్రామానికి చెందిన ఇలా సాగరపు అభిరామ్ ఐఏఎస్ అకాడమీ అధినేత అనే విషయము మనందరికీ తెలిసినదే, దీనిలోని భాగంగా అకాడమీకి సంబంధించిన నూతన సంవత్సర క్యాలెండర్, డైరీ ని రాష్ట్ర మంత్రి పొంగలేటి శ్రీనివాస్ రెడ్డి ఆవిష్కరించడం జరిగినది.

ఈ ఆవిష్కరణలో మంత్రి మాట్లాడుతూ మారుమూల గ్రామమైన కిష్టాపురం చెందిన ఇలా సాగరపు అభిరామ్ నేటి సమాజంలోఎంతోమంది విద్యార్థులను అత్యున్నత శిఖరాలను అధిరోహించుటకు గాను, తనదైన శైలిలో విద్యాబుద్ధులను నేర్పుతున్న ఐఏఎస్ అకాడమీ అధినేత అభిరామ్ ను ప్రత్యేకంగా అభినందించడం జరిగినది. ఈ ప్రత్యేక కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంటు సభ్యులు రఘురాం రెడ్డి, డిసిసిబి చైర్మన్ మువ్వ విజయ్ బాబు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నారపోగు వెంకట్, ఇలా సాగరపు నందా కిషోర్ , ఇశ్నేపల్లి రాజశేఖర్,తదితరులు పాల్గొన్నారు.

## మౌంట్ ఇండిపెండెంట్ బాప్టిస్ట్ చర్చిలో లో ఘనంగా జరిగిన నూతన సంవత్సర వేడుకలు..

- గ్రామ సర్పంచ్ కోడూరు ఉమాదేవి వీర కృష్ణ, ఉప సర్పంచ్ తోటపల్లి నాగలక్ష్మి లను సన్మానించిన సంఘ విశ్వాసులు...
- పెద్ద ఎత్తున పాల్గొన్న విశ్వాసులు...



తల్లాడ, జనవరి 1( సీకే న్యూస్ ప్రతినిధి విజయ్)::: స్థానిక మండలంలోని కిష్టాపురం గ్రామంలో మౌంట్ ఇండిపెండెంట్ చర్చినందు నూతన సంవత్సర ఆరాధన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ ఆరాధనలో భాగంగా గ్రామ సర్పంచ్ కోడూరు ఉమాదేవి వీరకృష్ణ, ఉప సర్పంచ్ తోటపల్లి నాగలక్ష్మి లను స్థానిక పాస్టర్ దేవసహాయం ఆధ్వర్యంలో ఘనంగా శాలువాలతో సత్కరించారు.

ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరంలో అందరూకూడా సుఖ సంతోషాలతో దేవుడు మంచి ఆరోగ్యాన్ని ఇవ్వాలి అంటూ తెలియజేశారు.

ఈ వేడుకలలో గ్రామ నాయకులు, సంఘ విశ్వాసులు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సంకల్ప సాధన దిశగా అడుగులు వేయాలి.

(సుప్రసిద్ధ దర్శక, నిర్మాతలు ఎస్.వి. కృష్ణారెడ్డి,కె.అచ్చిరెడ్డి)



తల్లాడ, జనవరి 1 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్:: సరికొత్త సంకల్ప సాధన దిశగా కొత్త సంవత్సరంలో అడుగులు వేయాలని సుప్రసిద్ధ సినీ దర్శక, నిర్మాతలు ఎస్వీ కృష్ణారెడ్డి,కె.అచ్చిరెడ్డి ఆకాంక్షించారు. తల్లాడ మండలం, అన్నారుగూడెం గ్రామానికి చెందిన దాసరి పద్మ స్మారక యువజన సాంస్కృతిక సమాఖ్య ఆధ్వర్యంలో రూపొందించిన 2026 సంవత్సర క్యాలెండర్ ను గురువారం ప్రముఖ సినీ దర్శకుడు రేలంగి నరసింహారావుతో కలిసి వారు ఆవిష్కరించారు.

ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కొత్త సంవత్సరం ఎప్పుడైనా గడిచిన కాలం అనుభవాలతో భవిష్యత్తులోకి అడిగిడుతుందని, కాలం ముని ముందుకే నడుస్తుందన్నారు .కాలంతో పాటు కదలడం మానవ లక్షణమని,చైతన్య సాకారమైన కాల పరిణామాలకు అనుగుణంగా లక్ష్యాన్ని సాధించేందుకు ప్రయత్నించాలని వారు హితవుపలికారు. ప్రతి ఒక్కరి జీవితంలో మంచి మార్పుకు నూతన సంవత్సరం నాంది పలకాలని వారు కోరారు. చలనచిత్రరంగంలో దర్శక దిగ్గజం, బహుముఖ ప్రజ్ఞాశాలి, సామాజిక సేవస్ఫూర్తి ప్రదాతలైన దర్శకరత్న దాసరి నారాయణరావు- పద్మ దంపతుల స్మారకార్థం దాసరి పద్మ స్మారక యువజన సాంస్కృతిక సమాఖ్యను స్థాపించి గుమ్మా నరేష్ చేస్తున్న నిరంతర సేవా కార్యక్రమాలు అభినందనీయమని కొనియాడారు. కార్యక్రమంలో ప్రముఖ సినీ దర్శకులు రేలంగి నరసింహారావు, గుడా రామకృష్ణ, అడపాల వెంకటేశ్వరావు, దాసరి పద్మ స్మారక యువజన సాంస్కృతిక సమాఖ్య అధ్యక్షుడు గుమ్మా నరేష్, సమన్వయకర్త దుగ్గిదేవర అజయ్ కుమార్, కార్యదర్శి తిగుళ్ళనరసింహారావు, రాయల శ్రీనివాసరావు (చంటి), కె.లక్ష్మణ్ పాల్గొన్నారు.

## నూతన తేజ హోమ్ నీడ్స్ షాప్ ను ప్రారంభించిన, నూతన సర్పంచ్, స్రవంతి సతీష్



జనవరి 01 (సీ కే న్యూస్) చేగుంట:చేగుంట / చేగుంట మండల కేంద్రంలో తేజ ఎలక్ట్రానిక్స్ అండ్ హోమ్ నీడ్స్ షాపు ను ప్రారంభించిన సర్పంచ్ స్రవంతి సతీష్ లు, ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పట్టణ ప్రజలు దుర, ప్రాంతాలకు వెల్లకుండా ఇక్కడ ఏర్పాటు చేసినందుకు షాపు యజమాని రాజు ను అభినందనలు తెలుపుతూ, తన సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని తెలిపారు,, అనంతరం రాజు సర్పంచ్ సంద్రుగు స్రవంతి, సతీష్, శ్రీకాంత్ లకు శాలువాతో సన్మానించినారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ శ్రీనివాస్, నాగరాజు, శ్రీనివాస్, పంచాక్షరి, స్వామి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాన్స్ జెండర్ పర్సన్స్ స్వయం ఉపాధి పథకం క్రింద సబ్సిడీ రుణాల దరఖాస్తుల స్వీకరణ.

జిల్లా సంక్షేమ అధికారిణి స్త్రీ, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల, ట్రాన్స్ జెండర్స్ శాఖ,భద్రాద్రి జిల్లా.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 01,జిల్లాలోని ట్రాన్స్ జెండర్స్ కి ఆర్థిక పునరావాస పథకం కింద ఒక్కొక్క యూనిట్ కి =ం.75,000/- చొప్పున మొత్తం 8 యూనిట్ లకు 100% సబ్సిడీ రుణాల కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలత లేనినా తెలిపారు. కావున జిల్లాలోని అర్హులైన ట్రాన్స్ జెండర్స్ పర్సన్స్ ఒఎంఓ్.వశ్రీఖఅస్త్రుఖఋ.స్త్రశీజ.అఅ వెబ్ సైట్ నుండి దరఖాస్తు ఫారం డౌన్ లోడ్ చేసుకొని సంబంధిత అన్ని ధృవ పత్రాలతో దరఖాస్తునీ కింద తెలిపిన ధ్రువపత్రాలతో ఈ నెల 13 వ తారీఖు లోపు జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయం, మహిళలు, పిల్లలు, దివ్యాంగుల వయోవృద్ధుల, మరియు ట్రాన్స్ జెండర్స్ శాఖ, కలెక్టరేట్ కాంప్లెక్స్ , రూమ్ నెంబర్ జి- 1 నందు సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలత లేనినా పత్రిక ప్రకటన ద్వారా తెలియచేస్తున్నారు. వివరాలకు 6301981960, 8331006010 నంబర్లను సంప్రదించగలరు.

అర్హతలు:

1. సదరు ట్రాన్స్ జెండర్ వ్యక్తికి సంబంధిత కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ జారీ చేసిన గుర్తింపు పత్రం మరియు గుర్తింపు కార్డు ఉండాలి.
2. వయస్సు 18 నుండి 55 సంవత్సరాల మధ్య ఉండాలి.
3. వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాలలో రూ.1.50 లక్షలు మరియు పట్టణ ప్రాంతాలలో రూ.2.00 లక్షలకు మించకూడదు.
4. అభ్యర్థులు గత (5) సంవత్సరాలలో వికలాంగుల సంక్షేమ శాఖ నుండి గానీ, మరే ఇతర శాఖ నుండి గానీ లేదా ఏదైనా ప్రభుత్వ సంస్థ నుండి గానీ సబ్సిడీని పొంది ఉండకూడదు.
5. ఒక కుటుంబానికి (5) సంవత్సరాలలో కేవలం ఒక స్వయం ఉపాధి పథకానికి మాత్రమే పరిమితం చేయబడుతుంది.
6. ఈ పథకాన్ని పొందిన లబ్ధిదారులు తదుపరి (5) సంవత్సరాల వరకు అటువంటి పథకం కింద ఏ ప్రయోజనానికి అర్హులు కారు.
7. సాంకేతిక అర్హతలు ఉన్న మరియు/లేదా సంబంధిత కార్యకలాపంలో గణనీయమైన అనుభవం ఉన్న అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది.
8. ఏదైనా యూనిట్ కోసం శిక్షణ పొందిన అభ్యర్థికి ప్రాధాన్యత ఇవ్వబడుతుంది.
9. విద్యార్హత పత్రములు ఏవైనా మరియు (02) పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు.

## ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి చింతకాని మండలం చిన్నమండవ గ్రామంలో నూతనంగా ఎన్నికైన వార్డ్ మెంబర్లు గుండ్ల బేబీ రాణి రెండవ వార్డ్,గుండ్ల భద్రమ్మ (ఏడవ వార్డు ) ఆధ్వర్యంలో కేక్ కటింగ్ నిర్వహించి నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు.... మహిళలు మరియు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు.. ఈ కార్యక్రమంలో సైదులు,స్వామి దాసు, అంజయ్య, లక్ష్మీనారాయణ, రాంబాబు, పుల్లారావు ,తిరపయ్య, అప్పారావు , నాగరాజు, యాకోబు, ఆనందరావు, మహా లక్ష్మయ్య పాల్గొన్నారు

## ధనుర్మాసంలో నిత్యం "మేలు" కోలుపు.

వి.మాదుగుల జనవరి1 సీ కే న్యూస్ ధనుర్మాసంలో నిత్యం "మేలు"కొలువు సాగుతుంది.గ్రామంలో ఉన్న ఆలయాల ఉత్సవ విగ్రహాలను ప్రతీ రోజు ఉదయం గ్రామంలో ఊరేగిస్తారు.సంక్రాంతి పురస్కరిం చుకుని డిసెంబర్ 16న నెల గంట పెట్టారు. నాటి నుండి పార్ధసారధి స్వామి. వెంకటేశ్వ ర స్వామి.సీతారామ స్వామి ఉత్సవ మూ ర్తులను బ్యాండ్ మేళంతో పుర వీధుల్లో ఊరే గిస్తారు.భక్తులు ఇంటి ముందు వచ్చిన దేవు ళ్ళకు పూజలు చేస్తారు.మాడుగుల చారి త్రక నేపథ్యంలో ఉంది.ఉన్న ఆలయాల ఆస్తులు కైంకర్యం అయిపోయి దేవదేవుళ్ళు దీనావస్థలో పూజలు అందుకుంటున్నారు. ఈ పరిస్థితుల్లో మేలు కొలుపు కార్యక్రమం దాతల సహకారంతో నడుస్తుంది.ఈ మేరకు పార్ధసారథి స్వామి ఉత్సవ మూర్తుల ఊరే గింపుకు అయ్యే నెల రోజుల ఖర్చు 24 వేల రూపాయలను ప్రముఖ న్యాయవాది మరు పిళ్ళ యల్లారావు అందించారు.అలాగే ఇతర ఆలయాల ఉత్సవ మూర్తుల ఊరే గింపుకు మరి కొందరు దాతలు ముందుకు వచ్చారని అర్చకుడు వాసు తెలిపారు.

## ఎమ్మెల్యే పంచకర్లకు శుభాకాంక్షలు తెలిపిన మేడశెట్టి.

పరవాడ జనవరి 1 సీ కే న్యూస్ పరవాడ మండలం ఈధులపాక బోనంగి కూటమి పార్టీ తరపున పెందుర్తి శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబుకు సుజాత నగర్ పార్టీ కార్యాలయం నశీదు 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన ఈబోనంగి ఉప సర్పంచ్ మేడశెట్టి వెంకట రమణ - వెంకట సత్యవతి ల బృందం.ఈ 2026 నూతన సంవత్సరంలో అడుగు పెట్టిన సందర్భంగ పెందుర్తి నియోజకవర్గంను మరింత అభివృద్ధి చేయాలని అలాగే ఆ భగవంతుని ఆశీస్సులు ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబుకు ఎల్లవేళలా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ పత్రికముఖంగా తమ అభిమానం వెల్లడించారు.ఎమ్మెల్యే పంచకర్లకు 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఈబోనంగి ఉప సర్పంచ్ మేడశెట్టి వెంకటరమణ, ఈబోనంగి మాజీ ఉప సర్పంచ్ బొడ్డపు అర్జున నర్సింగరావు, బొండా తారక రమేష్ కుమార్, రాయి నీలాబాబు మరియు మేడశెట్టి యుగశీదర్ తదితరులు ఉన్నారు.



జనవరి (01) సి కె న్యూస్ అబ్దుల్లా ఉస్మాన్ నారాయణఖేడ్ జిల్లా సంగారెడ్డి.సిర్గాపూర్ మండల కేంద్రం లోని ప్రభుత్వ వసతి గృహంలో తీవ్ర నిర్లక్ష్యం వెలుగులోకి వచ్చింది. బాలుర హాస్టల్‌లో గత 20 రోజులుగా నీరు, విద్యుత్ లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మరోవైపు, హాస్టల్ వార్డెన్ మత్తులో వచ్చి విద్యార్థులను శిక్షించారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనికి నిరసనగా విద్యార్థులు రోడ్డెక్కి ధర్నా చేస్తున్నారు. ఈ ఘటనలపై ఫిర్యాదులు చేసినా అధికారులు పట్టించుకోవడం లేదని విద్యార్థుల వాపోతున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి, నీరువిద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించి, వార్డెన్‌పై వచ్చిన ఆరోపణలపై నిష్పక్షపాత విచారణ జరపాలని విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు.

విద్యార్థి సౌండ్ బైట్ (ఐచ్ఛికం):
హాస్టల్ మెస్‌లో వడ్డించిన బియ్యంలో పురుగులు లభించడం.20 రోజులుగా నీరు లేదు, కరెంట్ లేదు. చదవలేకపోతున్నాం. మా సమస్యలు చెప్పినా ఎవరూ పట్టించుకోవడం లేదు."

# రూ.600 లంచానికి ఏడాది జైలు శిక్ష

కోట్లకు కోట్లు లంచాలుగా మింగేసే వారినే నిరూపించలేని.. శిక్ష వేయించలేని వ్యవస్థలో ఉన్నాం.. కానీ రూ.600 లంచం తీసుకున్న ఓ చిరు ఉద్యోగిని పక్కా సాక్ష్యాలతో కటకటాలకు పంపి నేరం రుజువు చేయించి మరీ శిక్ష వేయడం.. కోర్టు డబ్బుల కంటే అవినీతిని హైలెట్ చేయడంతో ఈ కేసు దేశంలో సంచలనం సృష్టించింది.అవినీతికి మొత్తం ఎంత అనేది ముఖ్యం కాదు.. ఆ ఉద్దేశమే నేరమని పట్నా హైకోర్టు సంచలన తీర్పునిచ్చింది.. కేవలం రూ.600 లంచం తీసుకున్న కేసులో ఓ ప్రభుత్వ ఉద్యోగికి ఏడాది కఠిన కారాగార శిక్షను ఖరారు చేస్తూ న్యాయస్థానం చారిత్రాత్మక తీర్పును వెలువరించింది. వ్యవస్థలో పేరుకుపోయిన అవినీతిపై ఈ తీర్పు ఒక బలమైన హెచ్చరికగా నిలిచింది.

**అసలేం జరిగింది.**

ఈ కేసు 2011లో జరిగింది. ఆదాయపు పన్ను శాఖలో అసిస్టెంట్ గా పనిచేస్తున్న ఒక ఉద్యోగి.. ఒక పౌరుడికి రావాల్సిన ట్యాక్స్ రీఫండ్ ను ప్రాసెస్ చేయడానికి రూ.600 లంచం డిమాండ్ చేశాడు. తన ధర్మం ప్రకారం చేయాల్సిన పనికి డబ్బు అడగడంతో ఆగ్రహించిన బాధితుడు వెంటనే సీబీఐ అధికారులను ఆశ్రయించాడు.

**రంగంలోకి దిగిన సీబీఐ.. రెడ్ హ్యాండెడ్ గా పట్టివేత**

బాధితుడి ఫిర్యాదు మేరకు సీబీఐ అధికారులు పక్కా వ్యూహంతో స్టింగ్ ఆపరేషన్ నిర్వహించారు. రసాయనాలు పూసిన నోట్లను బాధితుడికి ఇచ్చి పంపగా.. ఆ ఉద్యోగి సదురు మొత్తాన్ని తీసుకుంటుండగా.. అధికారులు రెడ్ హ్యాండెగ్ గా పట్టుకున్నారు. లంచం తీసుకుంటున్న సమయంలో రికార్డ్ చేసిన ఆడియో, వీడియో దృశ్యాలు .. నిందితుడి వేలిముద్రలు, వాయిస్ శాంపిల్స్ ను ఫోరెన్సిక్ ల్యాబ్ లో పరీక్షించి నేరాన్ని నిర్ధారించారు.

**12మంది సాక్షులు.. తిరుగులేని ఆధారాలు**

ఈ కేసు విచారణలో భాగంగా మొత్తం 12 మంది సాక్షులను న్యాయస్థానం విచారించింది. సీబీఐ అధికారులు సమర్పించిన



సాక్ష్యాలు అత్యంత విశ్వసనీయంగా ఉన్నాయని కోర్టు అభిప్రాయపడింది. నిందితుడు ప్రజా సేవకుడు అయ్యి ఉండి కూడా తన బాధ్యతను విస్మరించి లంచం ఆశించడం క్షమించరాని నేరం అని కోర్టు పేర్కొంది.

**నేరం నేరమే.. కోర్టు ఘాటు వ్యాఖ్యలు..**

విచారణ సందర్భంగా నిందితుడి తరుపు లాయర్లు లంచం మొత్తం చాలా తక్కువ అని వాదించినప్పటికీ పట్నా హైకోర్టు దాన్ని తోసిపుచ్చింది. "లంచం మొత్తం ఎంత అనేది ఇక్కడ ముఖ్యం కాదు. అది ఒక రూపాయి అయినా లేదా ఒక కోటి రూపాయలు అయినా, అవినీతి అన్నది వ్యవస్థను దెబ్బతీసే పెద్ద నేరమే. ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకత ఉండాలి" ౦

అని న్యాయస్థానం స్పష్టం చేసింది. అన్ని ఆధారాలను పరిశీలించిన అనంతరం.. నిందితుడికి ఏడాది జైలు శిక్ష విధిస్తూ హైకోర్టు తీర్పునిచ్చింది. ప్రస్తుతం బెయిల్‌పై ఉన్న నిందితుడు వెంటనే లొంగిపోవాలని.. మిగిలిన శిక్షా కాలాన్ని జైలులో గడపాలని ఆదేశించింది.ఈ తీర్పుతో సామాన్య ప్రజలకు న్యాయవ్యవస్థపై నమ్మకం పెరగడమే కాకుండా.. చిన్న మొత్తమే కదా అని లంచాలు తీసుకునే ప్రభుత్వ ఉద్యోగులకు ఒక గట్టి సందేశం అందింది. అవినీతిపై రాజీ పడకూడదనే పౌర సమాజ ఆకాంక్షను ఈ తీర్పు ప్రతిబింబిస్తోంది.

# నిమిషానికి 2లక్షల పిజ్జాలు, 1,336 బిర్యానీల ఆర్డర్...న్యూఇయర్ రికార్డ్



తుళ్ళింతలు, కేరింతల హోరు నడుమ దేశ ప్రజలు పాత సంవత్సరానికి అల్విదా...కొత్త సంవత్సరానికి వెల్ కమ్ పలికారు. డిసెంబర్ 31 దేశంలో పలు మెట్రోపాలిటిన్ నగరాలు, పట్టణాలు, గ్రామాలు కూడా న్యూఇయర్ వేడుకలతో దద్దరిల్లిపోయాయి. హైదరాబాద్ లాంటి నగరాల్లో బీర్లు ఏర్లుగా పొంగిపొర్లాయి. పబ్ లు గానా బజానాలతో మోతెక్కాయి. ఏటా డిసెంబర్ 31న ఈ వేడుకలు తప్పనిసరి. ఇదంతా విశేషం కాదు కానీ...దేశంలో డిసెంబర్ 31న రికార్డ్ స్థాయిలో ఫుడ్ లవర్స్ బిర్యానీ, పిజ్జాలు ఆర్డర్లిచ్చారు. ఆశ్చర్యకరమైన విషయం ఏంటంటే...డిసెంబర్ 31న ఫుడ్ లవర్స్ వివిధ తిళ్ళు ఆర్డర్ పెట్టినా...బిర్యానీదే టాప్ అట. దేశంలోనే టాప్ ఆర్డర్ లో బిర్యానీ నిలుస్తోందని ఆన్ లైన్ ఫుడ్ సర్వ్ చేసే స్విగ్గీ ప్రకటించింది. ప్రతి నిమిషానికి అక్షరాల 2 లక్షల పిజ్జాలు, 1,336 బిర్యానీల ఆర్డర్ చేశారంటే మన తిండిప్రియుల సత్తా ఏంటో తెలుస్తోంది.న్యూఇయర్ వేడుకలు...డిసెంబర్ 31 సాయంత్రం నుంచే ప్రారంభం అయ్యాయి. మందుబాబులు రెచ్చిపోయి రచ్చరంబోలా చేశారు. క్లబ్ లలో పబ్ లలో ఆట పాట గానా బజానాలకు అంతేలేదు. ఆకాశమే హద్దుగా...సమయం లేదు మిత్రమా అన్నట్లు ఫుల్ ఫన్ స్టార్మ్ లో మునిగితేలారు. మెట్రొ నగరాలు...పాట్నా, సూరత్, వడోదరా, నాగపూర్, జైపూర్, పూణే, బెంగళూరు, చెన్నై, హైదరాబాద్ నగరాల్లో సాయంత్రం నుంచే హంగామా షురూ చేసేశారు. అప్పట్నుంచే బిర్యానీ, పిజ్జాలు, కేకులు, బర్గర్లను రెచ్చిపోయి ఆర్డర్ చేశారు. నగరాల్లో, పట్టణాల్లో రోడ్లపైనే న్యూఇయర్ కేకులు అమ్మకాలకు పెట్టారు. చాలా మంది వినియోగదారులు క్వాలిటీ ఉన్న కేకులే కావాలని వాటికోసమే ఎగబడ్డం కనిపించింది.బిర్యానీ, పిజ్జాలే కాకుండా...బెంగళూరు, హైదరాబాద్ లాంటి నగరాల్లో రసమలై, గులాబ్ జామూన్ లను కూడా ఇబ్బడి ముబ్బడిగా ఆర్డర్లు పెట్టారు. రెస్టారెంట్లన్నీ హౌస్ ఫుల్ అయ్యాయి. స్విగ్గీ దేశవ్యాప్తంగా విస్తృతంగా తన సేవలు అందించింది. అయితే ఎప్పటిలాగే ఈ ఏడాది కూడా బిర్యానీ అన్నిటికన్నా టాప్ లో నిలిచింది. రాత్రి 7.30 గంటల సమయంలోనే రికార్డు స్థాయిలో 2,18,336 ఆర్డర్లు వచ్చాయి. టైమ్ గడుస్తున్న కొద్దీ డిమాండ్ అంతకంతకు పెరిగిపోయినట్లు స్విగ్గీ తెలిపింది. రాత్రి 8 గంటల సమయంలో కేవలం ఒక నిమిషంలో 1,336 ఆర్డర్లు బుక్ అయినట్లు ఆశ్చర్యం వ్యక్తం చేసింది. భువనేశ్వర్ లో ఓ కస్టమర్ సింగిల్ ఆర్డర్ లో 16కేజీల బిర్యానీ ఆర్డర్ ఇచ్చారంటే ....క్రేజీ ఏ రేంజిలో ఉందో

అర్థమవుతోంది. అలాగే పిజ్జాలు, బర్గర్లకు కూడా పోటాపోటీగా ఆర్డర్లు పెడుతునే ఉన్నారు. రాత్రి 8.30 గంటల సమయంలో 2.18 లక్షల పిజ్జాలు డెలివరీ అయ్యాయి. బర్గర్లు 2.16 లక్షల దాకా డెలివరీ చేశారు. దేశంలో తిండి ప్రియుల కోరికలు ఏ స్థాయిలో ఉందో ఈ ఆర్డర్లను పరిశీలిస్తే అర్థమవుతుంది.

వ్యక్తిగత ఆర్డర్లు కూడా ఇదే స్థాయిలో ఉండటం విశేషం. బెంగళూరులో ఓ కస్టమర్ వంద బర్గర్లను ఆర్డరిచ్చి తన జిహ్వాచాపల్యాన్ని ప్రదర్శిస్తే....గోవాకు చెందిన మరో భోజన ప్రియుడు ఏకంగా 39 పెద్ద పెద్ద కబాబ్ లు, టిక్కాలను ఆర్డరిచ్చాడు. గుర్ గావ్ లో ఓ వ్యక్తి 18 బాక్సుల బ్రౌనీ, ప్లమ్ కేకులకు కావాలన్నాడు. నాగపూర్ లో నిన్న ఒక్క రోజే ఓ వ్యక్తి 93 సార్లు ఫుడ్ అయిటెమ్స్ ఆర్డరిచ్చాడు. సూరత్ కు చెందిన ఓ వినియోగదారుడు కాస్త విభిన్నంగా 22 రెస్టారెంట్లలో ఫుడ్ ఆర్డరిచ్చాడు. ఈ వింతలు విశేషాలన్నీ కేవలం డిసెంబర్ 31న నాడే జరగడం మరో విశేషం. ఇక బెంగళూరు, హైదరాబాద్ నగరాల్లో స్విగ్గీ డొనట్స్ ఆర్డర్లలో రికార్డు సృష్టించింది. అహమ్మదాబాద్, లక్నో, జైపూర్ లలోనూ ఆర్డర్లు పిచ్చెక్కించాయి. వడోదర, చండీఘర్ నగరాల్లో తలో 30 పార్టీలు గ్రాండ్ గా జరిగాయి.ముంబైలో ఓ కస్టమర్ దాదాపు లక్షరూపాయల దాకా బిల్లు చేశాడు. చెన్నైలో 50శాతం, పూణేలో 61.3శాతం డైనింగ్ బిల్లులు చెల్లించినట్లు గణాంకాలు చెబుతున్నాయి.

చివరాఖరికి తెలిసొచ్చేదేమంటే...మనవాళ్ళు మహా తిండిప్రియులు. వేడుకలొస్తే తినడం కాదు...తినడం కోసమే వేడుకలు అన్నట్లుంటారు. 2026 కొత్త సంవత్సరం భోజనప్రియుల రికార్డులతో ఎంట్రీ ఇవ్వడం విశేషం.

# అదిరే టెస్టులో వందేభారత్ 'స్లీపర్' ఇట్టే పాస్.. తెలిస్తే వావ్ అనేస్తారు

**హైదరాబాద్** : ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న వందే భారత్ స్లీపర్ 2025లోనూ అందుబాటులోకి రాలేదు. ఈ హైస్పీడ్ ట్రైన్ కోసం అంతా ఎదురుచూస్తున్న వేళ.. దీనికి సంబంధించిన ఆసక్తికర అంశాన్ని కేంద్ర రైల్వే శాఖా మంత్రి అశ్విని వైష్ణవ్ తాజాగా వెల్లడించారు. గంటకు 180కిలోమీటర్ల వేగంతో వందే భారత్ స్లీపర్ దూసుకెళ్లింది. అంతేనా..అంతకు మించిన మరో ముచ్చట కూడా ఉంది. ఇంత హైస్పీడ్ లోనూ ఎలాంటి కుదుపుల్లేకుండా వందే భారత్ ఇంజిన్ తన సత్తాను చాటింది. ఇందుకు పెట్టిన కఠినపరీక్షలో ఫస్ట్ క్లాస్ లో పాస్ అయ్యింది.తాజాగా వందే భారత్ స్లీపర్ కు రైల్వే భద్రత కమిషనర్ సమక్షంలో దీనికి తుది పరీక్షలు నిర్వహించారు. రాజస్థాన్ లోని కోటా నుంచి మధ్యప్రదేశ్ లోని నాగ్దా మధ్య నడిపిన వందే భారత్ స్లీపర్ ట్రైన్ గంటకు 180కి.మీ. వేగాన్ని టచ్ చేసింది. ఇంత వేగంలో ట్రైన్ లోని బెర్తు వద్ద గాజు గ్లాసులో నీళ్లు నింపి.. ఒకదానిపై మరొకటి ఉంచినా ఏ మాత్రం తొణకని వైనం అందరిని ఆకర్షిస్తోంది.ఏదో మాటలతో చెప్పకుండా.. దీనికి సంబంధించిన వీడియోను కేంద్ర రైల్వే మంత్రి సోషల్ మీడియాలో షేర్ చేశారు. హైస్పీడ్ లో ట్రైన్ ప్రయాణించే వేళలో స్థిరత్వం ఎలా ఉంది? కుదుపులు ఏమైనా ఉన్నాయా? జర్కులు ఏమైనా ఉన్నాయా? అన్న అంశాలతో పాటు బ్రేకులు ఎలా పని చేస్తున్నాయి? భద్రత ప్రమాణాల మాటేమిటి? అన్న అన్ని ప్రశ్నలకు వందే భారత్ స్లీపర్ ట్రైన్ వావ్ అనిపించేలా పెర్ ఫార్మ్ చేసింది.తాజాగా పరీక్షించిన ట్రైన్ లో పదహారు బోగీలతో నడిపారు. వీటికి ఆకర్షణీయమైన ఇంటీరియర్..



స్లీపర్ బెర్తులు.. ఆధునాతన సస్పెన్షన్ వ్యవస్థ మాత్రమే కాదు.. మోడ్రన్ బాత్రూాలు.. ఫైర్ ను ఇట్టే గుర్తించే సిస్టం ఈ ట్రైన్ సొంతం. నిజానికి సార్వత్రిక ఎన్నికలకు ముందే ఈ ట్రైన్ పట్టాలు ఎక్కుతుందని భావించారు. కానీ.. అది జరగలేదు.చివరకు 2024 సార్వత్రిక ఎన్నికలు ముగిసిన తర్వాత ఈ ట్రైన్ ప్రజలకు అందుబాటులోకి వస్తుందన్న అంచనాలు వ్యక్తమైనా.. అవేమీ వాస్తవరూపంలోకి రాలేదు. చూస్తుండగానే

2025 కూడా గడిచిపోయింది. కొత్త సంవత్సరంలో అడుగు పెట్టిన వేళ.. కనీసం ఏ ఏడాదైనా వందే భారత్ స్లీపర్ ప్రయాణికుల కోసం పట్టాలెక్కుతుందా? అన్నదిప్పుడు ఆసక్తికరంగా మారింది. అయితే.. ఈ ట్రైన్ ను ఎప్పటి నుంచి తీసుకొస్తున్న విషయాన్ని రైల్వే శాఖ ఇప్పటికి ఎలాంటి ప్రకటన చేయలేదు.

## గిగ్ వర్కర్ల సమ్మె మాటకు 'టిప్' తో కొట్టిన సంస్థలు




ఏది ఏమైనా యాపారం యాపారమే. చేతిలో డబ్బులున్నోడు ఏమైనా చేస్తాడు.. ఎలాంటి పరిస్థితిని అయినా ఇట్టే డీల్ చేస్తాడన్న మాటకు తగ్గట్లే.. తాజాగా ఈకామర్స్ సంస్థలు చేతల్లో చూపించాయి. కొన్నేళ్ల క్రితం వరకు గిగ్ వర్కర్ల గురించి ఎవరూ పట్టించుకోని పరిస్థితి. ఎప్పుడైతే ఈ-కామర్స్ సంస్థల జోరు పెరిగిందే.. డెలివరీ బాయిస్ వ్యవహారం అంతకంతకూ ప్రాధాన్యత సంతరించుకోవటమే కాదు.. వారి గురించి ప్రభుత్వాలు సైతం ఆలోచించే పరిస్థితి.కోట్లాది రూపాయిలు ఆర్జిస్తున్నా.. తమకు ఇచ్చే డెలివరీ చార్జీల విషయంలో సంస్థలు వ్యవహరించే తీరుకు విసిగిన గిగ్ వర్కర్లు.. ఏడాది మొత్తంలో కీలకమైన డిసెంబరు 31ను టార్గెట్ గా పెట్టుకున్నారు. తమ డిమాండ్లను పరిష్కరించని పక్షంలో సమ్మెకు దిగుతామని గిగ్ వర్కర్లు వార్నింగ్ ఇచ్చేశారు. దీంతో.. డిసెంబరు 31 గండాన్ని ఎలా ఈ-కామర్స్ సంస్థలు ఎలా అధిగమిస్తాయన్న ఉత్కంట నెలకొంది. అయితే.. ఈ సమ్మె వార్నింగ్ ను డెలివరీ సంస్థలు ఎలా డీల్ చేస్తాయన్నది ప్రశ్నగా మారింది.


దీనికి ఆయా సంస్థలు సింపుల్ గా తేల్చేశాయి. మిగిలిన రోజుల సంగతిని పక్కన పెడితే.. తమ వ్యాపారాలకు ఎంతో కీలకమైన డిసెంబరు 31 రాత్రి.. అది కూడా సాయంత్రం ఆరు గంటల నుంచి అర్ధరాత్రి పన్నెండు గంటల మధ్య కాలంలో గిగ్ వర్కర్లు చేసే డెలివరీ ఒక్కొక్క దానికి రూ.120 నుంచి రూ.150 చొప్పున చెల్లిస్తామని జొమాటో తెలిపింది. ఇదే రీతిలో మిగిలిన సంస్థలు తమదైన శైలిలో గిగ్ వర్కర్లకు ఒక్కరోజు తాయిలాలు ప్రకటించాయి,దీంతో.. తమ సమ్మెతో ఈ కామర్స్ సంస్థకు షాకిస్తామని భావించిన వారికి.. ఉల్టా సంస్థలే గిగ్ వర్కర్లకు టిప్ లాంటి మొత్తంతో రివర్సు షాకిచ్చాయని చెప్పాలి. డిసెంబరు 31 రాత్రి పెంచిన మొత్తంతో ఒక్కో గిగ్ వర్కర్ రూ.3 వేలు సంపాదించేలా ఈ కామర్స్ సంస్థలు ప్లాన్ చేశాయి. దీంతో స్విగ్గీ.. జొమాటో తో పాటు పలు సంస్థల డెలివరీ బాయిస్ ఎలాంటి ఆటంకం కలగకుండా.. భారీగా ఇస్తామన్న టిప్ కోసం ఒళు వంచి మరీ పని చేశారు. సమ్మె వార్నింగ్ ను పక్కన పెట్టేశారు. అందుకే.. యాపారస్తుడి తెలివే తెలివి.

## '35' పరీక్షల్లో పాస్.. ఈ టెస్టులో మాత్రం ఫెయిల్.. జర జాగ్రత్త

సాధారణంగా పరీక్షల్లో కాస్త బ్యాడ్ స్టూడెంట్ ఎవరైనా '35' మార్కులు వస్తే చాలురా భగవంతుడా అని ప్రార్థిస్తుంటారు. ఈ మార్కులు వస్తే చాలు పరీక్ష గండం నుంచి తప్పించుకున్నట్లే. కానీ.. డ్రంకెన్ డ్రైవ్ టెస్టులో మాత్రం సీన్ అందుకు భిన్నం. ఈ పరీక్షలో '35' మార్కులు (బీఏసీ) అస్సలే రావొద్దు. పోలీసులు నిర్వహించే పరీక్షలో మాత్రం ఈ స్కోర్ వస్తే మాత్రం కేసులు. ఫైన్లు.. కోర్టుల చుట్టూ తిరగాల్సి వస్తుంది.తరచూ మందుబాబులు చేసే తప్పుల్లో ఒకటి తాగేసి వాహనదారులు తరచూ చేసే తప్పులు డ్రైవింగ్ చేయటం. వీరు చేసే తప్పునకు వీరు మాత్రమే కాదు.. అమాయకులు సైతం బలి అవుతుంటారు. ఎక్కువ రోడ్డు ప్రమాదాలకు కారణమైన డ్రంకెన్ డ్రైవ్ ను అదుపు చేసేందుకు ట్రాఫిక్ పోలీసులు తరచూ ఈ పరీక్షలు చేయటం తెలిసిందే. ఈ అంశంపై ఎన్ని చర్యలు చేపట్టినా.. తాగి వాహనాలు నడిపే వాహనదారుల సంఖ్య పెరుగుతోంది. దీనికి సంబంధించిన కేసుల నమోదు కూడా ఏడాదికేడాది పెరుగుతూనే వస్తోంది.2025 డిసెంబరు రెండో వారం వరకు హైదరాబాద్ మహానగరం పరిధిలోని మూడు పోలీస్ కమిషనరేట్ లో మొత్తం 13 వేల డ్రైవింగ్ లైసెన్సుల్ని రద్దు చేశారు. ఒక్క రాచకొండ కమిషనరేట్ పరిధిలోనే 5821 మంది డ్రైవింగ్ లైసెన్సులు రద్దయ్యాయి. మద్యం తాగి వాహనాలు నడుపుతున్న కారణంగా ప్రమాదాలు పెరుగుతున్నాయి. ఇలాంటి వేళ.. ఈ తీరుకు చెక్ పెట్టే చర్యలు ముమ్మరం చేస్తున్నారు.హైదరాబాద్ కమిషనరేట్ సీపీగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత నుంచి సజ్జనార్.. డ్రంకెన్ డ్రైవ్ అంశంపై వాహనదారులకు మరింత అవగాహన కలిగించే ప్రయత్నం చేస్తున్నారు. ఇందులో భాగంగా పరీక్ష నిర్వహించినప్పుడు 35 అస్సలు రావొద్దని హెచ్చరిస్తున్నారు. '35' టచ్ అయితే ఔట్ అయినట్లేనన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని సీపీ స్పష్టం చేస్తున్నారు. కొత్త ఏడాదికి ఘనంగా స్వాగతం పలికిందేకు పెద్ద ఎత్తున డిసెంబరు 31న రాత్రి వేళ పూటుగా తాగేసే తీరు చాలామందిలో కనిపిస్తుంది. ఇలాంటి వారికి సజ్జన్నార్ మార్కు వార్నింగ్ బాగానే పని చేసినట్లుగా చెబుతున్నారు. తాగి వాహనాల్ని నడిపే వారికి హెచ్చరికలు జారీ చేస్తూ.. 'విద్యార్థి పరీక్షలో తప్పితే ఏడాది మాత్రమే పోతుంది.. అదే రోడ్డు మీద తేడా జరిగితే లైఫ్ ఆగం అవుతుంది. ఈ విషయాన్ని మర్చిపోవద్దు' అని స్పష్టం చేస్తున్నారు. మందుబాబులకు ఒక్కసారి దిగేలా సజ్జన్నార్ తాజా మాటలు ఉన్నాయని చెప్పాలి.

# ప్రతి రోజూ పడుకునే ముందు ఇలా చేయండి!

నిద్ర ఆరోగ్యానికి చాలా మంచిది. అందుకే ప్రతి ఒక్కరూ కంటి నిండా నిద్రపోవాలని చెబుతుంటారు. కానీ కొంత మంది మాత్రమే హాయిగా నిద్రపోతారు. కొందరు ఎంత ప్రయత్నించినా సరిగ్గా నిద్రపోరు. అయితే ఎప్పుడూ హాయిగా నిద్రపోవాలి అంటే, తప్పకుండా రాత్రి పడుకునే ముందు ఐదు నిమిషాలు ధ్యానం చేయాలంట. నిద్ర ఆరోగ్యానికి చాలా మంచిది. అందుకే ప్రతి ఒక్కరూ కంటి నిండా నిద్రపోవాలని చెబుతుంటారు. కానీ కొంత మంది మాత్రమే హాయిగా నిద్రపోతారు. కొందరు ఎంత ప్రయత్నించినా సరిగ్గా నిద్రపోరు. అయితే ఎప్పుడూ హాయిగా నిద్రపోవాలి అంటే, తప్పకుండా రాత్రి పడుకునే ముందు ఐదు నిమిషాలు ధ్యానం చేయాలంట. ప్రతి రోజూ రాత్రి నిద్రపోయే ముందు ఐదు నిమిషాలు ధ్యానం చేయడం వలన అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయంట. ముఖ్యంగా ఇది హృదయ స్పందన రేటులో మార్పు తీసుకురావడమే కాకుండా మెదడు భావోద్వేగ కేంద్రాన్ని కూడా ప్రశాంతపరుస్తుందట. ప్రతి రోజు నిద్ర పోయే ముందు ఐదు నిమిషాలపాటు నిశ్శబ్దంగా, కళ్లు మూసుకొని, నెమ్మదిగా శ్వాస తీసుకుంటూ ధ్యానం చేయడం వలన ఇది మీ మెదడును రీసెట్ చేసి, మంచి నిద్రను ప్రోత్సహిస్తుందంట. అంతే కాకుండా, ఇది ఒత్తిడి హార్మోన్లను తగ్గించి, మెదడుకు విశ్రాంతినిస్తుంది. అలాగే ఒత్తిడి, ఆందోళన, అలసట నుంచి కూడా మిమ్మల్ని బయటపడేలా చేస్తుందని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు. రక్తపోటును తగ్గించడంలో కూడా ఇది సహాయపడుతుంది. భావోద్వేగ చర్యలను అదుపులో ఉంచి, శరీరానికి అలసటను తగ్గించి, మంచి వాతావరణాన్ని సృష్టిస్తుందంట. ఆరోగ్య నిపుణుల ప్రకారం, చాలా మంది ఉదయం వర్క్ ప్రెషర్, మానసిక



ఆందోళన, టెన్షన్ వంటి వాటిని ఎదుర్కొని ఉంటారు. అయితే వాటి నుంచి బయటపడి మంచి నిద్రను పొందాలి అంటే తప్పకుండా రాత్రి పడుకునే ముందు కనీసం ఐదు నిమిషాలు ధ్యానం చేయాలంట. దీని వలన మెదడు వేగవంతమైన , బిజీగా ఉండే తరంగాల నుంచి నెమ్మదిగా నిశ్శబ్ద తరంగాల వరకు మారుతుందంట. శ్వాస లోతుగా వెళ్లడం వలన కండరాలు సడలించుతాయి. దీని వలన శారీరక ఉద్రేకం తగ్గుతుంది. మనసు తేలికపడుతుంది. హాయిగా నిద్రపడుతుందంట. అంతే కాకుండా ప్రతి రోజూ ఇలా కేవలం ఐదు నిమిషాల పాటు ధ్యానం చేయడం వలన ఇది హృదయ స్పందన రేటును తగ్గిస్తుంది, రక్తపోటును తగ్గిస్తుంది, మెదడు ఆల్ఫా తరంగాలలోకి ప్రవేశించడానికి సహాయపడుతుంది. అమిగ్డాలాను శాంత పరచడం వల్ల నిద్రలో ఆకస్మిక ఉద్రేకాలు తగ్గుతాయి. ముఖ్యంగా కొందరికి రాత్రి సమయంలో సడెన్‌గా మెలుకువ వస్తుంటుంది. సమస్య తగ్గపోతుంది. మానసికస్థితి మెరుగుపడుతుందంట.

# గోళ్లలో ఈ మార్పులు కనిపిస్తే.. డేంజర్ వ్యాధికి సంకేతం కావచ్చు!



ప్రస్తుత కాలంలో చాలా మంది ఎందుర్కొంటున్న ప్రధాన ఆరోగ్య సమస్యల్లో అధిక కొలెస్ట్రాల్ కూడా ఒకటి. దీన్ని గుర్తించడం చాలా కష్టం. ఎందుకంటే ఇది శరీరంలో సైలెంట్‌గా వ్యాపించే సమస్య. ఇది నిశబ్ధంగా రక్తనాల్లోకి ప్రవేశించి కొవ్వుగా పేరుకుపోతుంది. ఈ కారణంగా రక్త ప్రసరణ మందగిస్తుంది. కాబట్టి దీన్ని ముందుగానే గుర్తించి చికిత్స తీసుకోవడం చాలా మంచింది. అయితే ఈ వ్యాధిని సాధారణంగా రక్త పీరక్ష చేయించడం ద్వారా గుర్తించవచ్చు. కానీ మన శరీరంలోని కొన్ని భాగాలు మాత్రం ఈ వ్యాధికి సంకేతాలను మందుగానే ఇస్తాయి. శరీరంలో అధిక కలెస్ట్రాల్ ఉంటే మీ చేతి వేళ్లలో గోళ్లలో కొన్ని మార్పులు కనిపిస్తాయి. మీ శరీరంలో రక్త ప్రసరణ మందగించినప్పుడు. రక్తనాళాలు కుంచించుకుపోయి గోళ్ల చివరి భాగాలకు రక్తం వెళ్లదు. దీని కారణంగా గోళ్లు వాటి సహజమైన గులాబీ రంగును కోల్పోయి, తెల్లగా లేదా పాలిపోయినట్లు మారుతాయి. మీలో ఈ లక్షణాలు కనిపిస్తే మీకు అధిక కలెస్ట్రాల్ సమస్య ఉన్నట్టు అర్థం. పెళుసైన గోళ్లు: గోళ్లకు సరిపడ రక్త ప్రసరణ, ఆక్సిజన్ , పోషకాలు అందనప్పుడు అవి బలహీనంగా మారుతాయి. దీని కారణంగా చిన్న గాయం తగిలిగా గోళ్లు విరిగిపోవడం, రాలిపోవడం జరుగుతుంది. లేదా అవి పొరలు పొరలుగా రాలిపోవడం జరుగుతుంది. ఈ లక్షణాలు మీలో కనిపిస్తే అది రక్త ప్రసరణ లోపానికి సంకేతం కావచ్చు. గోళ్లపై నిలువు గీతలు: అయితే చాలా మంది వయస్సు మీద పడుతున్న కొద్ది గోళ్లపై గీతలు రావడం అనేది సహజం. కానీ ఉన్నట్టుండి మీ గోళ్లపై నిలువు గీతలు కనిపిస్తే అది రక్త ప్రసరణ మందగించడమే. అధికం

కొలెస్ట్రాల్ ఉన్నవారిలో మాత్రమే రక్త ప్రసరణ మందగించి గోళ్ల కణజాలం దెబ్బతింటుంది. దీని వల్లే మీ గోళ్లలో నిలువు గీతలు కనిపిస్తాయి. గోళ్ల పెరుగుదల ఆగిపోవడం: అయితే మీ గోళ్ల పెరుగుదల అనేది సడెన్‌గా ఆగిపోయినా, లేదా గోళ్లు పెరుగుదల నెమ్మదించినా ఇది అధిక కోలెస్ట్రాల్‌కు సంకేతం కావచ్చు. రక్తనాళాల్లో కొవ్వు పేరుకుపోవడం వల్ల పోషకాలు అందక గోళ్ల పెరుగుదల నెమ్మదిస్తుంది. పసుపు రంగు గోళ్లు: కొన్ని సార్లు చేతి గోళ్లు పసుపు రంగులోకి మారుతాయి. అయితే ఫంగల్ ఇన్ఫెక్షన్ల కారణంగా గోళ్లు ఇలా మారుతాయని చాలా మంది అనుకుంటారు. కానీ కొన్ని సార్లు ఇది అధిక కొలెస్ట్రాల్‌కు కూడా కారణం కావచ్చు. కాబట్టి మీ గోళ్లలో ఇలాంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించండి.

# వీటిని ఫాలో అయితే వయసెంతో ఎవరూ చెప్పలేరు!





ఏజ్ పెరిగే శరీరంలో అందుకు సంబంధించిన మార్పులు రావడం సహజమే. కానీ ఇటీవల చాలా మంది చిన్న వయసుతో సంబంధంలేని శారీరక మార్పులను సైతం ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా చిన్న వయసులోనే వృద్ధాప్య ఛాయలకు సంబంధించిన శారీరక లక్షణాలు సైతం పలువురిలో సంభవిస్తున్నాయి. నలభై ఏండ్లలోపే ముఖంపై ముడతలు, నుదుటిపై గీతలు, జుట్టు రాలడం, బట్టతల రావడం, పొట్ట పెరగడం వంటి సమస్యలతో ఇబ్బందిగా ఫీలవుతున్నారు. ఇలా జరగకూడదంటే ఏం చేయాలి? సాధారణంగా అసలు వయసుకంటే అధిక వయసు వ్యక్తుల్లా శారీరక మార్పులు సంభవించడానికి ఆహారపు అలవాట్లు కూడా ఒక కారణమని నిపుణులు అంటున్నారు. జంక్ ఫుడ్స్, ఆయిలీ ఫుడ్స్, ప్యాకేజ్డ్ ఫుడ్స్ వంటివి ఎక్కువగా తినేవారిలో యవ్వన ఛాయలు త్వరగా కనుమరుగవుతాయని చెబుతున్నారు. అలా జరగకూడదంటే సరైన పోషకాలతో కూడిన సమతుల్య ఆహార నియమాలు పాటించాలి. యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి కాబట్టి తాజా కూరగాయలు, గింజలు, బెర్రీలు, ఆకు కూరలు, లీన్ ప్రొటీన్లు, చేపలు, పరిమిత స్థాయిలో మాంసాహారం వంటివి ఆహారంలో భాగం చేసుకోవాలి. వీటిలో ఒమేగా – 3 ఫ్యాటీ యాసిడ్స్ కూడా ఉంటాయి కాబట్టి వయసుకంటే ముందే వృద్ధాప్య ఛాయలు రాకుండా అడ్డుకుంటాయి. అధిక చక్కెరలు కలిగిన ప్రాసెస్డ్ ఫుడ్స్, జంక్ ఫుడ్స్ నివారించాలి. వృద్ధాప్య ఛాయలు త్వరగా రావడానికి గల కారణాల్లో నీరు తక్కువ తాగడం కూడా ఒకటి. కొందరు కేవలం తిన్నప్పుడు మాత్రమే తాగుతుంటారు. ఇది ప్రమాదకరం. శరీరంలో నీటిశాతం తగ్గడంవల్ల డ్రైగా మారుతుంది. విష పదార్థాలు బయటకు పంపడంలో నీరు చాలా ముఖ్యం. తక్కువ నీరు తాగడంవల్ల శరీరంలో జీవక్రియలు నెమ్మదిస్తాయంటున్నారు నిపుణులు. దీంతో తక్కువ ఏజ్‌లో వృద్ధాప్యాన్ని సూచించేలా శరీర ఆకృతి మారవచ్చు. అలా జరగకూడదంటే ప్రతిరోజూ శరీరానికి సరిపడా నీళ్లు తాగాలి. 8 నుంచి 10 గ్లాసులు తాగడం ఆరోగ్య దాయకమని నిపుణులు సూచిస్తున్నారు.

ఎంత పోషకాహారం తీసుకున్నా, ఎన్ని బ్యూటీ టిప్స్ పాటించినా శారీరక శ్రమ లేకపోతే క్రమంగా వృద్ధాప్య ఛాయలకు దారితీస్తుంది. దీంతో శరీరంలో ప్రతికూల మార్పులు సంభవిస్తుంటాయి. తగిన ఆహార నియమాలు పాటిస్తూ, రోజూ వ్యాయామాలు లేదా తిన్న ఆహారాన్ని బర్న్ చేయగలిగే విధంగా ఏదో ఒక శారీరక శ్రమ కలిగి ఉండటంవల్ల బాడీలో వృద్ధాప్య ఛాయలకు సంబంధించిన మార్పులు రాకుండా ఉంటాయి. ఎక్కువ కాలం యవ్వనంగా కనిపిస్తారు. పైగా వాకింగ్, జాగింగ్, ఏరోబిక్స్ ఇలా ఎక్సైర్ సైజ్‌లు ఏవైనా సరే శరీరంలో రక్త ప్రసరణను మెరుగు పరుస్తాయి. స్ట్రెస్ హార్మోన్లు తగ్గుతాయి. వృద్ధాప్య ఛాయలు నెమ్మదిస్తాయి. వృద్ధాప్య ఛాయలు త్వరగా రావడానికి మరో ప్రధాన కారణం నిద్రలేమి. తరుచుగా ఈ సమస్యను ఎదుర్కోవడం లేదా నాణ్యమైన నిద్రలేకపోవడం మీలోని యవ్వనాన్ని దూరం చేస్తుంది. వృద్ధాప్య ఛాయలకు కారణం అవుతుంది. నిజానికి నిద్ర అనేది మనిషికి చాలా ముఖ్యం. ఎందుకంటే ఈ సమయంలో శరీరం కణాలను రిపేర్ చేస్తుంది. జీవక్రియలను సమతుల్యం చేస్తుంది. స్కిన్ రీజనరేట్ అవుతుంది. దీంతో చర్మంలో నిగారింపు పెరుగుతుంది. ముఖంపై ముడతలు రాకుండా ఉంటాయి. స్ట్రెస్, యాంగ్జైటీస్ వంటివి దూరం అవుతాయి. మొత్తానికి యాంటీ ఏజింగ్ ప్రాసెస్‌లో నిద్ర కీ రోల్ పోషిస్తుంది.

వృద్ధాప్య లక్షణాలను వేగవంతం చేసే ప్రధాన శత్రువు మానసిక ఒత్తిడి అంటుంటారు ఆరోగ్య నిపుణులు. ఎక్కువ రోజులు ఈ సమస్యను ఎదుర్కొనే వారి శరీరంలో యవ్వన ఛాయలు త్వరగా కనుమరుగవుతాయి. చిన్న వయసులోనే పెద్ద వయసు వ్యక్తుల్లా కనిపిస్తారు. ఇలా జరగకూడదంటే ఒత్తిడిని దూరం చేసుకోవాలి. అలా అని ఒత్తిడిలేని జీవితం ఉండదు. కాకపోతే మీరు ఒత్తిడిని ఎలా నిర్వహిస్తున్నారనేది కూడా ఇక్కడ కీలకం. ప్రతిదీ ఒత్తిడిగానే ఫీలయ్యే అతి ఆలోచనా ధోరణిని కూడా మానసిక ఒత్తిడిగానే నిపుణులు పేర్కొంటున్నారు. ఇది వృద్ధాప్యానికి దగ్గర చేస్తుంది. కాబట్టి మీలో ఆ లక్షణాలు కనిపిస్తే వెంటనే దూరం చేసుకోండి అంటున్నారు నిపుణులు. శరీరం భరించగలిగినంత ఎండ తగలడం ఆరోగ్యానికి హానికరం కాదు. పైగా మార్నింగ్ పూట లేలేత ఎండకు గురికావడం శరీరంలో విటమిన్ 'డి'ని పెంచుతుంది. కానీ శరీరానికి ఇబ్బంది కలిగించేంత అధిక ఎండకు ఎక్కువసేపు గురికావడం అనేది త్వరగా వృద్ధాప్యానికి దారితీస్తుంది. కాబట్టి సన్‌ఎక్స్‌పోజర్ నుంచి మీ శరీరాన్ని కాపాడుకోడానికి బయటకు వెళ్లినప్పుడు టోపీలు, గొడుగులు వంటివి వాడటం, సన్ స్క్రీన్ యూజ్ చేయడం, వీలైనంత మేరకు ఎండలో ఎక్కువసేపు గడపకపోవడం వంటివి చేయాలి. అట్లనే ప్రొటీన్లు, విటమిన్లు, ముఖ్యంగా విటమిన్ సి ఉండే పండ్లు, ఆహారాలు డైట్‌లో చేర్చుకోవాలి. ఇవన్నీ యాంటీ ఏజింగ్ లక్షణాలను ప్రేరేపించడం ద్వారా వృద్ధాప్యాన్ని ఆలస్యం చేస్తాయి.

## బీరకాయ డైట్‌తో బోలెడన్నీ లాభాలు!




భారతదేశంలో చాలా సాధారణంగా తినే కూరగాయ బీరకాయ. ఇది వివిధ రకాల పోషకాలతో సమృద్ధిగా ఉంటుంది. దీనితో తయారు చేసిన వంటకాలు చాలా మంది ఇష్టంగా తింటుంటారు. ఇది మృదువుగా, సులభంగా కరుగుతుంది. కాబటి దీనిని వండటం కష్టం కాదు. అంతేకాదు..క్రమం తప్పకుండా తినడం వల్ల బోలెడన్నీ ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని మీకు తెలుసా..? బీరకాయలో నీరు పుష్కలంగా ఉంటుంది. ఇది శరీరాన్ని చల్లబరుస్తుంది. ఇది మీ శరీర ఉష్ణోగ్రతను నియంత్రిస్తుంది. బీరకాయలో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచుతాయి. తద్వారా అనేక రకాల ఇన్ఫెక్షన్లు రాకుండా కాపాడుకోవచ్చు. బీరకాయలో ఫైబర్ అధికంగా లభిస్తుంది. దీనిని తినడం ద్వారా మలబద్ధకం, కడుపు ఉబ్బరం, ఎసిడిటీ వంటి జీర్ణ సంబంధ సమస్యలు రాకుండా కాపాడుకోవచ్చు. జీర్ణశక్తి బాగుంటుంది. ఈ కూరగాయలో గ్లైసెమిక్ ఇండెక్స్ చాలా తక్కువగా ఉంటుంది. అలాగే ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది రక్తంలో షుగర్ లెవెల్స్ పెరగకుండా కాపాడుతుంది. తద్వారా డయాబెటిస్ ముప్పు తగ్గించుకోవచ్చు. బీరకాయ నేచురల్ డీటాక్సిఫయర్ లాగా పనిచేసి కాలేయాన్ని శుభ్రం చేయడంలో సహాయపడుతుంది. కాలేయం నుంచి విష పదార్థాలను బయటకు పంపిస్తుంది. తద్వారా ఫ్యాటీ లివర్ వంటి సమస్యలు రాకుండా కాపాడుకోవచ్చు. బీరకాయలో కేలరీలు తక్కువగా, వాటర్ కంటెంట్ ఎక్కువగా ఉంటుంది. అందువల్ల ఇది తింటే తొందరగా కడుపు నిండి ఆకలి తగ్గుతుంది. తద్వారా ఫ్యాట్ ఏర్పడకుండా ఉంటుంది. బరువు అదుపులో ఉంటుంది. బీరకాయలోని యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇంఫ్లమేటరీ గుణాలు కీళ్ల మంట, వాపు నుంచి కాపాడుతాయి. కీళ్లను ఆరోగ్యంగా ఉంచుతాయి. బీరకాయలో యాంటీ ఆక్సిడెంట్లు, వాటర్ కంటెంట్ చర్మాన్ని మృదువుగా ఉంచుతాయి. ఫ్రీ రాడికల్స్ నుంచి చర్మ కణాలు డ్యామేజ్ కాకుండా కాపాడుతాయి. తద్వారా స్కిన్ హెల్తీగా ఉంటుంది. మెగ్నీషియం, పొటాషియం వంటి పోషకాలు బీరకాయలో ఎక్కువగా ఉంటాయి. ఇవి రక్తపోటు పెరగకుండా కాపాడి గుండెపై ఒత్తిడి నివారిస్తాయి. తద్వారా వయసు పెరిగినా గుండెను బలంగా ఉంచుకోవచ్చు. బీరకాయలో యాంటీ ఇంఫ్లమేటరీ గుణాలు, వాటర్ ఎక్కువగా ఉంటాయి. ఇవి కిడ్నీల వడబోత ప్రక్రియను మెరుగుపరుస్తాయి. తద్వారా కిడ్నీలను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు.

## ఈ-సిగరెట్ ఇంత ప్రమాదకరమా? మహిళ కంటి చూపు కోల్పోయింది!



ఇటీవల కాలంలో ఈ-సిగరేట్ లేదా వేపింగ్ చేస్తున్న వారి సంఖ్య బాగా పెరిగిపోతోంది. ధూమపానం కంటే ఈ-సిగరెట్ అంత ప్రమాదకరం కాదని వారు చెబుతుంటారు. కానీ, పలు నివేదికలు మాత్రం ఈ-సిగరెట్లు చాలా ప్రమాదకరమని చెబుతున్నాయి. సాధారణ ధూమపానం కంటే ఆరోగ్యానికి ఎంతో నష్టం కలిగిస్తుందంటున్నాయి. తాజాగా, ఈ-సిగరెట్ ఎక్కువగా సేవించిన ఓ మహిళ ఏకంగా తన కంటి చూపునే కోల్పోయింది. ప్రస్తుతం కాలంలో చాలా మంది సిగరెట్లు తాగుతుంటారు. అయితే, కొంతమంది దీనికి ప్రత్యామ్నాయంగా ఈ-సిగరెట్లను ఎంచుకుంటున్నారు. ధూమపానం కంటే ఇది తక్కువ ప్రమాదకరమని, శరీరానికి తక్కువ హానికరమనే భావన చాలా మందిలో ఉంది. వేపింగ్ వాడటం వల్ల శరీరంపై ఎలాంటి తీవ్రమైన ప్రభావాలు ఉండవని చాలా మంది వాదిస్తుంటారు. కానీ, తాజాగా, జరిగిన ఓ ఘటన మాత్రం అవన్నీ వాస్తవాలు కాదని తేల్చింది. ఈ-సిగరెట్లు కూడా చాలా ప్రమాదకరమని రుజువు చేసింది. ఓ మహిళ అధికంగా వేపింగ్ చేసిన కారణంగా ఆమె తన కంటి చూపును కోల్పోయింది. ఈ విషయాన్ని డాక్టర్ మేఘ కర్నావత్ సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. తన ఇన్‌స్టాలో పంచుకున్నారు. డయాబెటిస్, బీపీ వంటి వ్యాధులు లేని 40 ఏళ్ల మహిళ రాత్రిపూట అధిక మోతాదులో వేపింగ్ చేసింది. అనంతరం ఉదయం లేచిన తర్వాత ఆమె పూర్తిగా కంటి చూపును కోల్పోయిందని తెలిపింది. వేపింగ్ వల్ల ఆరోగ్యానికి కలిగే దుష్ప్రభావాలను ఆమె వివరించారు.

## రోజూ గుడ్లు తింటే ఏమౌతుంది?



ప్రతిరోజూ గుడ్లు తినమని పోషకాహార నిపుణులు పదే పదే చెబుతూనే ఉంటారు. కానీ, ఇటీవల కాలంలో గుడ్లు క్యాన్సర్‌కు కారణమవుతాయనే భయం విస్తృతంగా ప్రచారమవుతోంది. కానీ, ఎఫ్ఎస్ఎస్ఏఐ ఈ భావనను తోసిపుచ్చింది. అయినప్పటికీ, కొంతమంది ఇప్పటికీ వాటిని తినడానికి భయపడుతున్నారు. దీనికి తోడు కొంతమంది పోషకాహార నిపుణులు గుడ్డు పచ్చసొన తినడం గురించి అపోహలను వ్యాప్తి చేశారు. ఫలితంగా చాలా మంది ప్లేట్స్ నుండి ఈ కంఫర్ట్ ఫుడ్ అదృశ్యమైంది. అయితే, డాక్టర్ శుభం వాట్స్ ఈ అపోహను బహిరంగంగా ప్రస్తావించారు. అతను ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక రీల్‌ను షేర్ చేశాడు. గుడ్లు తినడం వల్ల ఏమౌతుందో కొన్ని వాస్తవాలను వెల్లడించారు. గుడ్డు పచ్చసొనను రాక్షసంగా చూపించడం పోషకాహార నిపుణులు చేసే అతిపెద్ద మోసం అని డాక్టర్ వాట్స్ వివరించారు. మీ కాలేయం మీ శరీరంలోని 80శాతం కొలెస్ట్రాల్‌ను ఉత్పత్తి చేస్తుంది. గుడ్డు పచ్చసొన నుండి మీకు లభించే ఆహార కొలెస్ట్రాల్ రక్త కొలెస్ట్రాల్‌ను తీవ్రంగా ప్రభావితం చేస్తుంది. 150,000 మందిపై జరిపిన ఒక పెద్ద అధ్యయనంలో ప్రతిరోజూ గుడ్డు తినడం వల్ల గుండెపోటు లేదా స్ట్రోక్ ప్రమాదాన్ని తగ్గించడమే కాకుండా, లుటీన్, కొల్లాజెన్, గుండె, కాలేయం, మెదడు ఆరోగ్యానికి మద్దతు ఇచ్చే ముఖ్యమైన విటమిన్లు అధికంగా ఉండే మంచి కొలెస్ట్రాల్ కూడా మెరుగుపడుతుందని స్పష్టంగా తేలింది. అసలైన సమస్య పచ్చసొన కాదు, వంట చేసే విధానం అంటున్నారు. చాలా మంది వెన్న, క్రీమ్, ఎక్కువ నూనెతో గుడ్లను తయారు చేసి తింటూ ఉంటారు. ఆపై తమకు సమస్య ఉందని చెప్పుకుంటారు. మీరు ఆరోగ్యకరమైన, మధుమేహం లేని, అధిక రక్తపోటు లేని పెద్దలైతే మీరు ప్రతిరోజూ మూడు గుడ్లు సులభంగా తినవచ్చు అంటున్నారు. చాలా సంవత్సరాలుగా గుడ్డు సొనలు గుండెకు హానికరమని భావించేవారు. కానీ, ఆధునిక శాస్త్రం ఈ అపోహను పూర్తిగా తోసిపుచ్చింది. వాస్తవానికి, కాలేయం మన శరీరంలోని కొలెస్ట్రాల్‌లో ఎక్కువ భాగాన్ని ఉత్పత్తి చేస్తుంది. అందువల్ల గుడ్డు సొనల నుండి వచ్చే ఆహార కొలెస్ట్రాల్ రక్త కొలెస్ట్రాల్ స్థాయిలపై తక్కువ ప్రభావాన్ని చూపుతుందని చెప్పారు.



పింక్ లెహంగా ఫోటోషూట్‌లో ప్రియాంక మోహన్ సొగసును ప్రసరింపజేసింది

# ఛాంపియన్ బ్యూటీ క్లిక్కయితే..?



టాలీవుడ్ యంగ్ హీరో రోషన్ మేక లీడ్ రోల్ లో రూపొందిన ఛాంపియన్ మూవీ మరికొన్ని గంటల్లో విడుదల అవ్వనున్న విషయం తెలిసిందే. ప్రదీప్ అద్వైతం దర్శకత్వం వహించిన ఆ సినిమాలో మాలీవుడ్ బ్యూటీ అనస్వర రాజన్ హీరోయిన్ గా నటిస్తున్నారు. తెలుగులోకి ఆ మూవీతోనే ఎంట్రీ ఇవ్వడం విశేషం. అయితే ఇప్పటికే మలయాళంలో అనేక సినిమాల్లో నటించిన అమ్మడు.. కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో ట్రెండింగ్ లో నిలిచారు. ఇంకా తెలుగు డెబ్యూ మూవీ రిలీజ్ అవ్వకుండానే ఫ్యాన్ బేస్ సొంతం చేసుకున్నారు. ఛాంపియన్ ప్రమోషన్స్ లో సందడి చేస్తూ.. అందరి దృష్టిని తన వైపునకు తిప్పుకున్నారు.ముఖ్యంగా టీజర్, ట్రైలర్ అదిరిపోవడంతో అంతా అనస్వర రాజన్ కోసం ఇప్పుడు మాట్లాడుకుంటున్నారు. ఛాంపియన్ మూవీ క్లిక్ అవుతున్నట్లు కనిపిస్తుండడంతో.. బ్యూటీకి మంచి అవకాశాలు వస్తాయామోనని అంచనా వేస్తున్నారు. సినిమా రిలీజ్ అయ్యాక ఆమెకు ఆఫర్స్ కచ్చితంగా వస్తాయని చెబుతున్నారు.అందం, అభినయం సమపాళ్లలో ఉన్న అనస్వర రాజన్.. తెలుగులో స్టార్ హీరోయిన్ గా మారే ఛాన్స్ ఉందని కామెంట్లు పెడుతున్నారు. అయితే వరుస హిట్స్ కానీ పడితే.. అనస్వర రాజన్ కెరీర్ లో బిగ్ బూస్టింగ్ అనే చెప్పాలి. రీసెంట్ గా రామ్ చరణ్ కూడా ఆమెలో మ్యాజిక్ ఉందన్న విషయం తెలిసిందే.కాగా.. 2017లో విడుదలైన ఉదాహరణం సుజాత మూవీతో అనస్వర మాలీవుడ్ లో తన కెరీర్ ను స్టార్ట్ చేశారు. తొలి సినిమాతోనే తన యాక్టింగ్ తో ఆకట్టుకున్నారు. ఆ తర్వాత వరుసగా అవకాశాలు అందుకుని.. విభిన్నమైన పాత్రలు ఎంచుకుంటూ ముందుకు సాగిన అనస్వర రాజన్.. మంచి పేరు సంపాదించుకున్నారు.కోర్ట్ రూమ్ డ్రామా మూవీ నేరులో చూపు లేని యువతిగా, లైంగిక దాడికి గురైన బాధితురాలిగా యాక్టింగ్ తో విమర్శకుల ప్రశంసలు అందుకున్నారు. రేఖా చిత్రం మూవీతో నటిగా మరో మెట్టు ఎక్కారు. సూపర్ శరణ్య మూవీతో అందరినీ మెప్పించారు. ఓటీటీ ద్వారా తెలుగు ప్రేక్షకులకు కూడా సుపరిచితురాలయ్యారు.

దీంతో ఇప్పుడు ఛాంపియన్ తో వెంటనే అట్రాక్ట్ చేశారు. ప్రమోషనల్ కంటెంట్ తో మరింత దగ్గరయ్యారు. ముఖ్యంగా గిర గిర పాటతో యువ ప్రేక్షకులకు మదిలో స్థానం సంపాదించుకున్నారు. ఇండస్ట్రీలో హీరోయిన్ల కొరత ఎప్పుడూ ఉండేదే. హిట్స్ వచ్చిన వాళ్ళు బిజీ అవుతున్నారు. ఇక నటనతో ఆకట్టుకుంటే ఛాంపియన్ అమ్మాయి క్లిక్కయినట్లే. మరి ఛాంపియన్ తో ఎలా మెప్పిస్తారో.. ఎలాంటి ఛాన్స్ లు అందుకుంటారో.. ఎంతటి పొజిషన్ కు చేరుకుంటారో వేచి చూడాలి.

రూమా శర్మ సిటీ స్టైలైన్‌కి వ్యతిరేకంగా స్టైల్ మరియు పోయిస్‌ని ప్రదర్శించింది



# 'రామాయణ' ఇండియన్ ఫిల్మ్స్‌లో మరో గేమ్ ఛేంజర్?



రామాయణ ఇతిహాసం నేపథ్యంలో ఇండియన్ స్క్రీన్‌పై ఇంత వరకు ఎన్నో సినిమాలొచ్చాయి. భారతీయ భాషల్లో ఈ ఇతివృత్తంతో రూపొందిన ప్రతి సినిమా బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్ అనిపించుకుంది. ఇప్పటికీ కొత్త కథ అనే ఫీల్‌ని కలిగించే రామాయణ గాథని ఈ సారి బిగ్ స్కేల్‌లో, హాలీవుడ్ హంగులతో, సరికొత్త సాంకేతికతతో ప్రేక్షకుల ముందుకుఉ తీసుకొస్తున్నారు దర్శకుడు నితీష్ తివారి. ఆయన అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్న మూవీ -రామాయణ - శ్రీరాముడిగా రణ్‌బీర్ కపూర్, సీతగా సాయి పల్లవి నటిస్తున్న ఈ మూవీలోని ఇతర కీలక పాత్రల్లో కేజీఎఫ్ స్టార్ యష్, బాబి డియోల్, అరుణ్ గోవిల్, కాజల్ అగర్వాల్, రకుల్ ప్రీత్ సింగ్, శోభన, ఇందిరా కృష్ణన్, రవి దూబే నటిస్తున్నారు. రెండు భాగాలుగా ఈ సినిమాని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఇమ్మోర్టల్ స్టోరీ ఆఫ్ రామ వర్సెస్ రావణగా దీన్ని తెరకెక్కిస్తున్నారు. ఐమ్యాక్స్ వెర్షన్‌లో హాలీవుడ్ టెక్నీషియన్స్‌తో రూపొందుతున్నఈ ఇతిహాస గాథ ఇండియన్ సినిమాల్లో మరో గేమ్ ఛేంజర్‌గా నిలవనుందనే చర్చ జరుగుతోంది.మూకీ నుంచి ఇప్పటి వరకు భారతీయ సినిమాల్లో విప్లవవాత్మక మార్పులు చోటు చేసుకున్నాయి. ఒక్కో తరానికి ఒక్కో సినిమా గేమ్ ఛేంజర్‌గా మారి ఇండియన్ సినిమా రూపలేఖల్నే సమూలంగా మార్చేసింది. అయితే బడ్జెట్, పరంగా టెక్నాలజీ పరంగా,మేకింగ్ పరంగా -రామాయణ- ఇండియన్ హిస్టరీలో సరికొత్త చరిత్రని లిఖించనుందని ఫిల్మ్ సర్కిల్స్‌లో వినిపిస్తోంది. ఎనిమిది అకాడమీ అవార్డుల్ని సొంతం చేసుకున్నడీఎన్ఈజీ స్టూడియో ఈ మూవీకి విజువల్ ఎఫెక్ట్స్‌ని అందిస్తోంది.ఏ.ఆర్.రెహమాన్‌తో కలిసి హాలీవుడ్ మ్యూజిక్ డైరెక్టర్ హన్స్ జిమ్మర్ ఈ మూవీకి సంగీతం అందిస్తున్నాడు. హన్స్ జిమ్మర్ -డంకిర్క్-, డూన్, టాప్ గన్ మూవీకిక్ వంటి పలు ఆస్కార్ విన్నింగ్ సినిమాలకు సంగీతం అందించాడు. తనతో పాటు హాలీవుడ్‌కు చెందిన ప్రముఖ టెక్నీషియన్స్, నమిత్ మల్హోత్రాతో కలిసి హీరో యష్ నిర్మిస్తుండటం, రెండు భాగాల్లో ఫస్ట్ పార్ట్ కోసమే ఏకంగా రూ.800 కోట్లకు మించి ఖర్చు చేస్తుండటంతో ఈ ప్రాజెక్ట్‌పై సర్వత్రా అంచనాలు ఏర్పడ్డాయి.అంతే కాకుండా రెండు భాగాల కోసం ఏకంగా నాలుగు వంద కోట్లు ఖర్చు చేయబోతున్నారని కూడా ప్రచారం జరుగుతోంది. అదే నిజమైతే మేకింగ్ పరంగా, బిజినెస్ పరంగా భారతీయ సినిమాల్లో -రామాయణ- సరికొత్త రికార్డులు సృష్టించి గేమ్‌ఛేంజర్‌గా నిలుస్తుందని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. ఈ మూవీ బిజినెస్ కూడా భారీ స్థాయిలో జరగనున్న నేపథ్యంలో -రామాయణ- పార్ట్ 1 2026 దీపావళికి విడుదలై ఎలాంటి సంచలనాలకు తెర తీస్తుందో వేచి చూడాల్సిందే.